నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 15, నవంబర్ 2026

16 పేజీలు



యాదాద్రిలో పెరిగిన భక్తుల రద్దీ



16లో

కాలానుగుణంగా ప్రత్యామ్నాయ పంటలు

సాగు చేయాలి

వ్యవసాయాన్ని లాభసాడిగా మార్చుకోవాలి

రైతులకు జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తుంది

జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్



15లో

నల్గొండ టౌన్ నవంబర్ 14, ప్రభాత వార్త: రైతులు కాలానుగుణంగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలి. రైతులకు జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తుంది జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్.మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు పంటల సాగులో మార్పులు చేసుకోవాలని, ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించి వ్యవసాయాన్ని లాభసాటిగా తీర్చిదిద్దుకోవాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపునిచ్చారు.



ధాన్యం ధరలకు దళారుల కోత

నాలుగు రోజుల్లో క్వింటాలుకు రూ.1,000 పతనం

ధాన్యం కొనుగోళ్లల్లో అంతలేని జాప్యం

ఆగమాగం అవుతున్న అన్నదాతలు



2వ పేజీలో...

యాదాద్రి భువనగిరి బ్యూరో, ప్రభాతవార్త : ఒకవైపు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనేవారు లేక అన్నదాతలు కుప్పల వద్ద కన్నీళ్లతో ఎదురుచూస్తుంటే.. మరోవైపు ఇదే అదనుగా భావించిన ప్రైవేటు వ్యాపారులు ధరలపై పంజా విసురుతున్నారు. నాలుగు రోజుల వ్యవధిలోనే సన్నధాన్యం క్వింటాలుకు ఏకంగా రూ.1,000 కోత విధించి రైతుల నడ్డి విరుస్తున్నారు. ప్రభుత్వ కొనుగోళ్లలో జాప్యం.. మిల్లర్ల మొండివైఖరి.. అధికారుల మధ్యవర్తిత్వ చర్చలు కొలిక్కి రాకపోవడం.. వెరసి అన్నదాతను దళారుల దయాదాక్షిణ్యాలకు వదిలేస్తున్నాయి. బియ్యం బ్లాక్ మార్కెట్, నిల్వలు, ధరల నియంత్రణ పేరుతో అధికారులు ఒకవైపు తనిఖీలు చేస్తుంటే.. మరోవైపు మార్కెట్లో బియ్యం ధరలు పడిపోతున్నాయంటూ వ్యాపారులు ధాన్యం ధరలను అమాంతం తగ్గిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పండించిన పంటకు గిట్టుబాటు ధర ఆశించిన రైతులకు చివరకు పెట్టుబడులు కూడా చేతికందని దుస్థితి నెలకొంది. కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయని ప్రభుత్వ యంత్రాంగం చెబుతున్నా.. క్షేత్రస్థాయిలో మాత్రం అన్నదాతకు ఎదురవుతున్నది అవమానాలు, అవస్థలు, ఆర్థిక నష్టాలే!


పశుగ్రాసం సాగుకు కార్యచరణ

వి బి జి రామ్ జి పథకం కింద అమలు

ఒక్కొక్క గ్రామంలో

రెండు నీటి తొట్టెల నిర్మాణం

పాడి రైతులకు సైతం చేయూత



ప్రభాతవార్త, నడిగూడెం : తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. ఎల్ నినో ప్రభావంతో ఎండలు మండుతున్నాయి. భూగర్భ నీటిమట్టం అడుగంటింది. తాగు, సాగునీటి సమస్యలు ఏర్పడుతున్నాయి. యాసంగిలో ఆరుతడి పంటలు మాత్రమే సాగు చేయాలని ప్రభుత్వం పేర్కొంది. వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల్లో రైతులకు సూచనలు ఇస్తున్నారు. దీంతో రైతాంగం ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో గ్రామాల్లో పశుగ్రాసం కొరత ఏర్పడకుండా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలను చేపట్టింది. వి బి జి రామ్ జి పథకం కింద పశుగ్రాసం కొరత నివారించేందుకు ప్రత్యేక కార్యాచరణను రూపొందిస్తున్నారు. గ్రామాల్లో పశుగ్రాస బ్యాంకులు ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. వి బి జి రామ్ జి కింద కనీసం ఐదు శాతం నిధులు ఖర్చు చేసేలా కేంద్ర ప్రభుత్వం అనుమతించింది.

2 లో..



పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలి

నేర సమీక్ష సమావేశం నిర్వహించిన

జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవర్

8లో..

నల్గొండ. ప్రతినిధి. ప్రభాతవార్త .నవంబర్ 14 జిల్లాలో నేర నియంత్రణ, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, నేరాల నివారణకు చేపడుతున్న చర్యలు, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం తదితర అంశాలపై జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో నమోదవుతున్న నేరాల తీరును, కేసుల దర్యాప్తు పురోగతిని సమగ్రంగా సమీక్షించిన ఎస్పీ, ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి, నిందితులకు శిక్ష పడే విధంగా పక్కా ఆధారాలను సేకరించాలని అధికారులను ఆదేశించారు.

ధాన్యం ధరలకు దళారుల కోత

మొదటి పేజీ తరువాయి

జిల్లాలో వానాకాలం ధాన్యం కొనుగోళ్ల పరిస్థితి రోజురోజుకూ దిగజారుతోంది. మొత్తం 342 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించగా ఇప్పటివరకు 240 కేంద్రాలు మాత్రమే ప్రారంభమయ్యాయి. మరో 102 కేంద్రాలు ఇంకా అందుబాటులోకి రాకపోవడం రైతులను ఆందోళనకు గురిచేస్తోంది. ప్రారంభమైన కేంద్రాల్లోనూ కొనుగోళ్లు ఆశించిన స్థాయిలో సాగడం లేదు. ఇప్పటివరకు కేవలం 350 మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేసినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఒకవైపు పంట కోతలు ముమ్మరమవుతుంటే.. మరోవైపు కొనుగోళ్ల ప్రక్రియ మాత్రం నత్తనడకన సాగుతోంది. కేంద్రాలకు ధాన్యం తీసుకొచ్చిన రైతులు తూకాల కోసం, మిల్లుల కేటాయింపుల కోసం రోజుల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

నాలుగు రోజుల్లో వెయ్యి రూపాయల కోత...

జిల్లాలో సన్నధాన్యం ధరలు ఒక్కసారిగా పడిపోవడం రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. గత నాలుగు రోజులుగా వ్యాపారులు క్వింటాలుకు సుమారు రూ.1,000 మేర ధర తగ్గించడంతో రైతులు లబోదిబోమంటున్నారు. ఇప్పటికే ఎకరాకు వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి పంట సాగు చేసిన రైతులకు ప్రస్తుత ధరలు గిట్టుబాటు కావడం లేదు. కూలీల ఖర్చులు, ఎరువులు, పురుగుమందులు, సాగునీటి వ్యయాలు పోను చేతికి మిగిలేది శూన్యమని వాపోతున్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించే అవకాశం లేకపోవడం, ప్రైవేటు వ్యాపారులు ధరలు తగ్గించడంతో ఏం చేయాలో తెలియని అయోమయంలో పడిపోయారు. వ్యాపారులు సృష్టిస్తున్న ధరల గందరగోళం మధ్య రైతుల అవసరాన్ని ఆసరాగా చేసుకుని తక్కువ ధరలకు ధాన్యం కొనుగోలు చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

సన్నధాన్యానికి భారీగా పడిపోయిన ధర...

బియ్యం నిల్వలు, బ్లాక్ మార్కెట్, అధిక ధరల నియంత్రణపై పౌరసరఫరాల శాఖ అధికారులు దృష్టి సారిస్తున్నారు. వ్యాపారుల వద్ద తనిఖీలు నిర్వహిస్తూ నిల్వలు, విక్రయాలపై నిఘా పెడుతున్నారు. అయితే ఈ పరిణామాలను ఆసరాగా చేసుకుని మార్కెట్లో బియ్యం ధరలు తగ్గుతున్నాయనే ప్రచారంతో వ్యాపారులు ధాన్యం కొనుగోలు ధరలను తగ్గిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. బియ్యం ధరల నియంత్రణకు చేపడుతున్న చర్యల ప్రభావం రైతుల పంట ధరలపై పడకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. కానీ క్షేత్రస్థాయిలో ధాన్యం ధరల పతనాన్ని అడ్డుకునే చర్యలు కనిపించడం లేదని రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

మధ్య దళారుల చేతుల్లోకి అన్నదా!

ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ఎదురవుతున్న జాప్యంతో ఇప్పటికే చాలామంది రైతులు ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. అప్పులు తీర్చాల్సిన ఒత్తిడి, కూలీలకు చెల్లింపులు, తదుపరి పంట పెట్టుబడుల అవసరంతో వచ్చిన ధరకు ధాన్యం అమ్ముకుంటున్నారు. ప్రభుత్వ మద్దతు ధర కోసం ఎదురుచూసే పరిస్థితి లేకపోవడంతో వ్యాపారులు చెప్పిందే ధరగా మారుతోంది. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకొచ్చి రోజుల తరబడి పడిగాపులు కాయడం కంటే తక్కువ ధరకు విక్రయించడమే మేలని కొందరు రైతులు భావిస్తున్నారు. ఇదే పరిస్థితిని ఆసరాగా చేసుకుంటున్న మధ్యవర్తులు తక్కువ ధరలకు ధాన్యం కొనుగోలు చేసి లాభాలు గడిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ కొనుగోళ్ల వేగవంతం కాకపోవడమే ప్రైవేటు వ్యాపారులకు కలిసొస్తోందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మిల్లర్లతో తెగని పంచాయితీ..

కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణకు మిల్లుల కేటాయింపులు ప్రధాన అడ్డంకిగా మారాయి. కొనుగోలు చేసిన ధాన్యాన్ని దిగుమతి చేసుకునేందుకు మిల్లర్లు ముందుకు రాకపోవడంతో అధికారులు చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు. మిల్లర్లతో జరుపుతున్న చర్చలు కొలిక్కి రాకపోవడం సమస్యను మరింత జటిలం చేస్తోంది. గత బకాయిలు, హమాలీ చార్జీలు, రవాణా, నిల్వలు, మిల్లింగ్ తదితర అంశాలపై నెలకొన్న వివాదాలు కొనుగోళ్లపై ప్రభావం చూపుతున్నట్లు తెలుస్తోంది. ఫలితంగా కేంద్రాలకు ధాన్యం తీసుకొచ్చిన రైతులు తూకాల కోసం ఎదురుచూస్తున్నారు. ధాన్యం దిగుమతికి మిల్లర్లు సహకరించకపోతే కొనుగోళ్లు ఎలా ముందుకు సాగుతాయని రైతులు ప్రశ్నిస్తున్నారు.

నేతలకు నిరసన సెగలు..

కొనుగోళ్లలో జాప్యం, ధరల పతనంపై రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. కేంద్రాల వద్దకు వచ్చే అధికారులను నిలదీస్తూ తమ గోడు వెళ్లబోసుకుంటున్నారు. సమస్యను ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కనిపించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పంట పండించే సమయంలో రైతు వెన్నంటి ఉంటామని చెప్పే నేతలు.. ధాన్యం అమ్ముకునే సమయంలో ఎందుకు స్పందించడం లేదని నిలదీస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధుల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోవడంతో కొనుగోలు కేంద్రాల వద్దే నిరసనలు, ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి.

ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించాలి...

జిల్లాలో ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయడంతో పాటు మిగిలిన 102 కేంద్రాలను తక్షణమే ప్రారంభించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. మిల్లర్లతో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించి కొనుగోలు చేసిన ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన తరలించాలని కోరుతున్నారు. మరోవైపు సన్నధాన్యం ధరలు నాలుగు రోజుల్లో క్వింటాలుకు రూ.1,000 తగ్గడంపై మార్కెట్ పరిస్థితిని పరిశీలించి వ్యాపారుల అక్రమ ధరల కోతకు అడ్డుకట్ట వేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రభుత్వ మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేసి, సకాలంలో నగదు చెల్లింపులు జరిపేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. లేకుంటే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు పేరుకే పరిమితమై.. అన్నదాతల శ్రమ, పెట్టుబడులు మధ్య దళారుల పాలయ్యే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ధాన్యం కొనుగోలు చేయడంలో కాంగ్రెస్ విఫలం

కొనుగోలు కేంద్రం వద్ద బీజేపీ కిసాన్ మోర్చా ధర్నా

గుండాల, నవంబర్ 14 ప్రభాతవార్త: పొలంలో చెమటోడ్చి పంట పండించిన అన్నదాతకు కొనుగోలు కేంద్రం వద్ద కన్నీళ్లే మిగులుతున్నాయి. కేంద్రాలను ప్రారంభించి ప్రచార ఆర్భాటం చేసిన పాలకులు.. ధాన్యం కొనుగోళ్ల విషయానికి వచ్చేసరికి చేతులెత్తేయడంపై రైతాంగం ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. కొనుగోలు కేంద్రాలు ప్రారంభమై రోజులు గడుస్తున్నా ధాన్యం కొనుగోళ్లు మొదలుకాకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని బీజేపీ కిసాన్ మోర్చా నాయకులు మండిపడ్డారు. రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను మద్దతు ధరకు వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ గుండాల మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ధర్నా నిర్వహించారు.బీజేపీ కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు యామగాని బాలయ్య నేతృత్వంలో జరిగిన ఈ ధర్నాకు బీజేపీ గుండాల మండల ఇన్‌చార్జి గుజ్జ సోమనర్సయ్య, మండల అధ్యక్షుడు పింగళి విజయ భాస్కర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే హడావుడిగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి నప్పటికీ క్షేత్రస్థాయిలో కొనుగోళ్లు ప్రారంభించకపోవడం దారుణమన్నారు. ప్రారంభోత్సవాలకే పరిమితమై రైతులను నిరీక్షణకు గురిచేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ధాన్యం కొనుగోళ్లలో జాప్యం కారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం తక్షణమే స్పందించి కొనుగోళ్ల ప్రక్రియను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు చేడ నాగన్న, మండల ఉపాధ్యక్షుడు బుక్క శేఖర్, ప్రధాన కార్యదర్శులు కప్పరి నాగిరెడ్డి, ఆవుల సాయితేజ, కార్యదర్శి సింగారం రాజు, మండల కోశాధికారి నర్సింగోజు పరమేశ్వరి, మహిళా మోర్చా అధ్యక్షురాలు సంగీత, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు జోగు మల్లేష్, శక్తి కేంద్రం ఇన్‌చార్జి ఎలిమినేటి ఎల్లయ్య, గుండాల గ్రామశాఖ అధ్యక్షుడు అవిరెండ్ల సతీష్, సిద్దయ్య, రామానర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



పశుగ్రాసం సాగుకు కార్యాచరణ

మొదటి పేజీ తరువాయి

దీంతో రాష్ట్రంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో వ్యక్తిగత పశుగ్రాస అభివృద్ధి కార్యక్రమం అమలు చేస్తుంది. ఎండు గడ్డి కొరతను అధిగమించేందుకు వ్యవసాయ భూమి ఉండి నీటిపారుదల సౌకర్యం గల పాడి రైతులకు పశుగ్రాసం పెంపకానికి ఆర్థిక సహాయం అందించనున్నారు. ఒక ఎకరంలో పశుగ్రాస సాగుకు విత్తనాలు, కంచ ఏర్పాటు, కూలీల ఖర్చులు, ఎరువులు, కోత కూలీలు అన్నీ కలుపుకొని ఒక్కొక్క యూనిట్ కు రూ.14,023 నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేస్తారు. రైతు జాబ్ కార్డు కలిగి సొంతంగా పనిచేసుకుంటే వారి ఖాతాల్లో కూలీ డబ్బులు ఉపాధి హామీ పథకం కింద జమ చేస్తారు. పశుగ్రాస పంటలైన నేపియర్, గడ్డి, మొక్కజొన్న, జొన్న, గినియా, తదితర హైబ్రిడ్ జాతి పశుగ్రాసాలు సాగు చేయవలసి ఉంటుంది. పశుగ్రాస పంటలపై పశుసంవర్ధక శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. భవిష్యత్తులో పశుగ్రాస కొరత ఉండకుండా ఉండేందుకు సూచనలు చేస్తున్నారు. వచ్చే ఏడాది జులై వరకు ఎల్ నినో ప్రభావం ఉంటుందని పేర్కొనడంతో ముందస్తు చర్యలు చేపట్టారు. పశువులకు పశుగ్రాస కొరత ఏర్పడకుండా ఉండేందుకు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. పాడి రైతుల్లో అవగాహన కల్పించి ప్రతి గ్రామానికి కనీసం ఐదు యూనిట్లు ముందస్తుగా ఎంపిక చేయాలని నిర్ణయించారు. ఎంతమంది రైతులైన పరిమితి లేకుండా యూనిట్లు మంజూరు చేసి పశుగ్రాస అభివృద్ధికి అయ్యే ఖర్చును ప్రభుత్వం భరించనుంది. కరువు పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో పశువులకు నాణ్యమైన పచ్చి మేత అందించేందుకు ప్రభుత్వము చర్యలు తీసుకుంటుంది. నాణ్యమైన పచ్చి మేత అందిస్తే పాల ఉత్పత్తి సైతం మెరుగుపడుతుంది. పాడి పరిశ్రమపై రైతులు ఆధారపడి ఉన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో పాడి పరిశ్రమ ఎంతోమంది రైతులకు ఉపాధి కల్పిస్తుంది. ఈ క్రమంలోనే పశుగ్రాసం కొరత ఏర్పడకుండా విబిజి రాంజీ పథకం కింద కేంద్ర ప్రభుత్వము చర్యలు చేపట్టింది. వీటితోపాటు వేసవిలో మూగజీవాలు తాగునీటి సమస్యతో ఇబ్బంది పడకుండా ఉండేందుకు ఒక్కొక్క గ్రామంలో రెండు నీటి తొట్టెలు నిర్మించనున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్నప్పుడు గ్రామాల్లో నీటి తొట్టెలు నిర్మించగా నిరుపయోగంగా ఉన్నాయి. కొన్ని నీటి తొట్టెలు దెబ్బతినగా మరికొన్ని నామమాత్రంగా ఉపయోగిస్తున్నారు.

వేసవిలో పశువులు నీరు తాగేందుకు ఈ నీటి తొట్టెలు ఎంతగానో ఉపయోగపడ్డాయి. ప్రస్తుతం వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో కరువు పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వము గ్రామాల్లో నీటి తొట్టెలు నిర్మించి పశువులు నీరు తాగే విధంగా కార్యాచరణ రూపొందిస్తుంది. ఒక్కొక్క నీటి తొట్టెను 35 వేల రూపాయలు వెచ్చించి విబిజి రాంజీ పథకం కింద నిర్మించనున్నారు. ఈ మేరకు అంచనాలు రూపొందించారు. ఈ నీటి తొట్టెల నిర్వహణ బాధ్యత గ్రామపంచాయతీ పాలకవర్గాలు తీసుకోవాల్సి ఉంటుంది. నీటి తోటల నిర్మాణంతోపాటు పైపైన్ల ఏర్పాటు నీటితోటెల్లో నీరు నింపే బాధ్యత నిర్వహణ బాధ్యత గ్రామపంచాయతీ పాలకవర్గాలు తీసుకోవాలి. ఇది ఇలా ఉండగా పశుగ్రాసం కోసం దరఖాస్తు చేసుకోగానే సరిపోదు. రాయితీని రైతు ఖాతాల్లో జమ కావాలంటే అర్హతలు ఉండాలి. గ్రామపంచాయతీ తీర్మానం జాబ్ కార్డు పశువులతో కలిసి రైతు దిగిన ఫోటో భూమిపట్టా పాసు పుస్తకం తోపాటు దరఖాస్తు చేసుకుంటే పశువైద్యాధికారి అనుమతి మంజూరు పత్రం జారీ చేస్తారు. అనంతరం మండల పరిషత్ అభివృద్ధి అధికారులు ,ఏపీవో, పశుగ్రాస క్షేత్రాలను పరిశీలించి రాయితీలు అందజేస్తారు. లేనిపక్షంలో రాయితీ అందదు.

ఇది ఇలా ఉండగా పశుసంవర్ధక శాఖ ద్వారా అమల్లో ఉన్న నేషనల్ లైవ్ స్టాక్ స్కీం ను మరింత విస్తృతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఈ పథకంపై అవగాహన కల్పిస్తున్నారు. పశుసంపదను కాపాడుకోవడంతోపాటు పెంచుకోవాలంటే వివిధ రకాల చర్యలను చేపట్టక తప్పదు. పథకాలను ప్రవేశపెట్టి అమలు చేయాల్సిందే. వ్యవసాయ దేశం కావడంతో ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం పశుగ్రాసం కొరత ఏర్పడకుండా చూసేందుకు పాల ఉత్పత్తిని పెంచేందుకు పాడి రైతులకు ఆర్థిక చేయూత కల్పించేందుకు గ్రామాల్లో పశువులకు తాగునీటి సమస్య ఏర్పడకుండా నీటి తొట్టెలు నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను రైతులు స్వాగతిస్తున్నారు. వీటిని సమర్థవంతంగా అమలు చేయాలని కోరుతున్నారు.

కోళ్ల వ్యాన్ లో బ్యాగ్ చోరీ నిందితుడు అరెస్టు

- రూ 5 వేలు స్వాదీనము

- సి.ఐ. జి. చరమంద రాజు

హుజూర్‌నగర్ క్రైమ్ / నేరేడుచర్ల , నవంబర్ 14, ప్రభాతవార్త:

వ్యాపారస్తులు, బ్యాంకు వినియోగదారులు తమ డబ్బుల బ్యాగులను తీసుకువెళ్ళేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని హుజూర్‌నగర్ సిఐ జి. చరమందరాజు సూచించారు.శనివారం సర్కిల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ నెల 13 న నేరేడుచెర్ల పట్టణం జాన్‌పహాడ్ రోడ్డు మసీదు సమీపంలో ఉన్న గాంధీ చికెన్ సెంటర్ ఎదురుగా నిలిపి ఉన్న కోళ్ళ బోలెరో వాహనం క్యాబిన్ లో నుంచి గుర్తుతెలియని వ్యక్తి డబ్బులు ఉన్న బ్యాగ్‌ను చోరీ చేసాడు. బాదితుడు ధరావత్ సైదా పిర్యాదుతో దర్యాప్తు మొదలుపెట్టిన ఎస్ఐ గోపాలరెడ్డి సాంకేతిక పరిజ్ఞానం, సి సి కెమెరాల ఆదారంగా చోరీ చేసింది నల్లగొండ జిల్లా మిరియాలగూడ మండలం గూడూరు గ్రామానికి చెందిన చింతలచెరువు తిరుమయ్య గా గుర్తించారు.నిందితుణ్ణి అదుపులోకి అతని వద్దనుంచి చోరీచేసిన రూ5 వేల రూపాలను స్వాదీనము చేసుకున్నట్లు సిఐ తెలిపారు.ఈ సంధర్భంగా సిఐ చరమందరాజు మాట్లాడుతూ దుకాణాల ఎదుట,వ్యాపారాల సముదాయాల్లో ముఖ్యమైన ప్రదేశాల్లో సి సి కెమేరాలు ఏర్పాటు చేసుకోవాలని నేరం జరిగినప్పుడు దర్యాప్తులో సాంకేతికంగా ఆదారాల తో ఉపయోగపడుతుందని నేరాగాళ్ళ కు కోర్టుల్లో బలమైన



శిక్ష వేయించటానికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు.అలాగే వ్యాపారస్తు లు డబ్బు తీసుకెళ్ళేటప్పుడు నిరక్ష్యంగా ఉండరాదని సూచించారు. రద్దీగా ఉండే బస్సుల్లో ప్రయాణించేటప్పుడు మహిళ లు తమ ఆభరణాలను, హాండ్ బ్యాగులు గమనించుకుంటూ ఉండాలని ఏమరుపాటుగా ఉంటే మగవారి సెల్‌ఫోన్‌లు కొట్టేస్తారని,జేబులు,బ్యాగులు కత్తిరిస్తారని వివరించా రు.ప్రయాణాల్లో జాగురుతుగా ఉండాలని సూచించారు.మీడియా సమావేశం లో ఎస్ఐ గోపాలరెడ్డి,సిబ్బంది గోలి శంభయ్య,మురళి పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

- విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ,పలు పోటీలు

నార్కెట్‌పల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త :



భారత తొలి ప్రధానమంత్రి, బాలల ప్రియతమ నాయకుడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని నార్కెట్‌పల్లి మండలంలోని పలు పాఠశాలల్లో శనివారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

చెరువుగట్టు పాఠశాలలో విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ : చెరువుగట్టు ప్రాథమిక పాఠశాలలో నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దేవస్థాన చైర్మన్ వారాల రమేష్ తనవంతు సహాయంగా రూ.30 వేల విలువైన ఒక జత స్కూల్ యూనిఫాంలను పాఠశాలలోని 84 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన మాజీ చైర్మన్ రేగట్టే రాజశేఖర్ రెడ్డి, ఉపసర్పంచ్ అమనగంటి జలంధర్ రెడ్డి, వార్డు సభ్యులు కమ్మంపాటి వెంకటయ్య, రేగట్టే ప్రియాంక నరేష్ రెడ్డి, కూకుట్ల శ్రీకాంత్, వంటేపాక శిరీష శివ, పిట్టల నాగన్న, మాజీ వార్డు సభ్యుడు గంట శేఖర్, యువజన నాయకుడు కొమ్ము మహేష్, గ్రామపంచాయతీ కార్యదర్శి నన్నూరి రవీందర్ రెడ్డి, ఆశా కార్యకర్తలు చీర పద్మ, చేపూరి మొగులమ్మ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిగూడెం జెడ్పీహెచ్ఎస్‌లో

ఎల్లారెడ్డిగూడెం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యా యురాలు హిమజ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్, డ్యాన్స్, ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు నిర్వహించారు.విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.పాఠశాలలో నిర్వహించిన తిథి భోజన కార్యక్రమానికి రిటైర్డ్ ఉపాధ్యాయురాలు, హిందీ ఎస్ఏఈ.జయలక్ష్మిస్పాన్సర్‌గా వ్యవహరించారు.కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయురాలు హిమజ, సీనియర్ ఉపాధ్యాయుడు సమీర్ కుమార్, ఉపాధ్యాయురాలు జయలక్ష్మి,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రతి చిన్నారి చదువులో రాణించా లని, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. బాలల సమగ్ర అభివృద్ధికి విద్యతో పాటు సాంస్క ృతిక,సృజనాత్మక కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు.

కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలంటూ చెరువుగట్టు నుంచి ఫామ్‌హౌస్‌కు బీఆర్ఎస్ నాయకుల పాదయాత్ర

నార్కట్‌పల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో రైతులకు, ప్రజలకు తిరిగి న్యాయం జరగాలంటే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు చెరువుగట్టు నుంచి కేసీఆర్ ఫామ్‌హౌస్ వరకు పాదయాత్ర చేపట్టారు.నల్గొండ జిల్లా నార్కట్‌పల్లి మండలం చెరువుగట్టులోని శ్రీశ్రీ జడల రామలింగేశ్వర స్వామి ఆశీస్సులతో ఉమ్మడి నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గుండాల మల్లేష్ గౌడ్ నాయకత్వంలో ఈ పాదయాత్ర ప్రారంభమైంది.ఈ సందర్భంగా గుండాల మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్, ఆసరా పెన్షన్లు వంటి పథకాల ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరిగిందని పేర్కొన్నారు. రైతులకు, ప్రజలకు మళ్లీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందాలంటే కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షించారు.ఈ



పాదయాత్రలో నాగార్జునసాగర్ నియోజకవర్గం గుర్రంపోడు మండలానికి చెందిన బీఆర్ఎస్ మలిదశ ఉద్యమకారుడు, సీనియర్ నాయకుడు వడిత్య నాగరాజు నాయక్, తుంగతుర్తి నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ వై రాష్ట్ర నాయకుడు మల్కాపురి శ్రీకాంత్ గౌడ్, మునుగోడు నియోజకవర్గ నాయకుడు బొడ్డు రవి, టిహెచ్ఆర్ సేవా సమితి నల్గొండ జిల్లా నాయకులు గోదాల హరీష్ రెడ్డి, నాగన్న, కార్తీక్ రెడ్డి, మహిళా నాయకురాలు గుండాల పావని తదితరులు పాల్గొన్నారు.చెరువుగట్టు నుంచి కేసీఆర్ ఫామ్‌హౌస్ వరకు చేపట్టిన ఈ పాదయాత్రకు నకిరేకల్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకుడు ఉటుకూరు ఏడుకొండలు సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు జై తెలంగాణ.. జై కేసీఆర్ అంటూ నినాదాలు చేశారు.

ఈ నెల 21న శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి ఆలయంలో తులసి కల్యాణం

నార్కట్‌పల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త:

నల్గొండ జిల్లా నార్కట్‌పల్లి మండలం గోపలాయపల్లి గ్రామంలో స్వయంభువుగా వెలసిన ప్రసిద్ధ హరి హర క్షేత్రం శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవస్థానంలో ఈ నెల 21వ తేదీ శనివారం చిలుకు ద్వాదశి సందర్భంగా తులసి కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కోమటిరెడ్డి మోహన్ రెడ్డి, కార్యనిర్వహణాధికారి రుద్ర వెంకటేశం తెలిపారు.కార్యక్రమాల్లో భాగంగా ఉదయం 10:30 గంటలకు ద్వాదశి పూజ నిర్వహించిన అనంతరం వేదమూర్తులైన ఆలయ



అర్చకుల ఆధ్వర్యంలో తులసి కల్యాణ మహోత్సవం వైభవంగా జరగనుంది. ఈ పవిత్ర వేడుకలో సమస్త భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ నిర్వాహకులు కోరారు.కల్యాణ మహోత్సవం అనంతరం భక్తులందరికీ అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. తులసి కల్యాణంలో పాల్గొనదలచిన భక్తులు ముందస్తుగా తమ గోత్రనామాలను ఆలయంలో నమోదు చేసుకోవాలని సూచించారు.ఈ పవిత్ర కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీస్సులు పొందాలని కోమటిరెడ్డి మోహన్ రెడ్డి, రుద్ర వెంకటేశం విజ్ఞప్తి చేశారు.

నేరాలు-దారుణాలు



తాళం వేసిన ఇంట్లో చోరీ

- రూ.40 వేలు అపహరణ

కొండమల్లేపల్లి,నవంబర్14,ప్రభాతవార్త:

కొండమల్లేపల్లి గ్రామంలోని వెంకటేశ్వర కాలనీలో తాళం వేసి ఉన్న ఓ ఇంట్లో గుర్తుతెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. బాధితురాలు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వెంకటేశ్వర కాలనీకి చెందిన నేనావత్ కవిత శుక్రవారం సాయంత్రం 6:30 గంటల సమయంలో తన ఇంటికి తాళం వేసి,సమీపంలోని ముష్టిపల్లి గ్రామంలో గల ఆంజనేయస్వామి ఆలయంలో నిద్రించేందుకు వెళ్లారు. తిరిగి శనివారం ఉదయం 11 గంటలకు ఇంటికి వచ్చి చూడగా,ఇంటి తలుపులు,తాళాలు పగలగొట్టి ఉన్నాయి. లోపలికి వెళ్లి పరిశీలించగా ఇంట్లోని రెండు గల్లగురిగిలను పగలగొట్టి, అందులో ఉన్న సుమారు రూ.40,000 నగదును దుండగులు అపహరించుకుపోయినట్లు గుర్తించారు.బాధితురాలు నేనావత్ కవిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొండమల్లేపల్లి ఎస్సై అజ్మీరా రమేష్ నాయక్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రాజాపేట ఐకేపీ కేంద్రంలో ధాన్యం చోరీ

రాజాపేట, నవంబర్ 14 ,ప్రభాతవార్త :

రాజాపేటలోని ఐకేపీ కేంద్రంలో రైతులు విక్రయానికి సిద్ధంగా నిల్వ ఉంచిన ధాన్యం చోరీకి గురైంది. గుర్తుతెలియని వ్యక్తులు సుమారు రెండు బస్తాల ధాన్యాన్ని అపహరించినట్లు బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది.వివరాల్లోకి వెళితే, రాజాపేట గ్రామానికి చెందిన గుర్రం విజయలక్ష్మి తన వ్యవసాయ భూమిలో వరి పంట సాగు చేసి, కోత అనంతరం ధాన్యాన్ని రాజాపేటలోని ఐకేపీ కేంద్రం వద్ద ఉన్న ఎఫ్‌సీఐ గోదాముకు తరలించి నిల్వ ఉంచారు.నవంబర్ 14వ తేదీ ఉదయం 10 గంటల సమయంలో తన ధాన్యం రాశిని పరిశీలించేందుకు వెళ్లగా, సుమారు రెండు బస్తాల ధాన్యం కనిపించకపోవడంతో చోరీ జరిగినట్లు గుర్తించారు. అదే కేంద్రంలో నిల్వ ఉంచిన ఇతర రైతుల ధాన్యం కూడా చోరీకి గురైనట్లు ఆమె తెలిపారు. చోరీకి గురైన ధాన్యం విలువ సుమారు రూ.2,000 ఉంటుందని పేర్కొన్నారు.ఈ మేరకు బాధితురాలు రాజాపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్ల పట్టివేత : కేసులు నమోదు

రాజాపేట నవంబర్ 14 ప్రభాతవార్త:

రాజాపేట మండలంలోని రఘునాథపురం వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్ లను శనివారం రాజాపేట పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల వివరాల ప్రకారం రఘునాథపురం వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు ఏఎస్ఐ జి. ప్రభాకర్ నాయుడు సిబ్బంది సమక్షంలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఇసుక లోడ్‌తో ఉన్న రెండు ట్రాక్టర్లను అదుపులోకి తీసుకొని విచారించగా ఎలాంటి అనుమతులు లేవు అని తెలిసింది.ట్రాక్టర్ నడుపుతున్న ధర్మారెడ్డిగూడెం గ్రామానికి చెందిన శివరాత్రి ఆశోక్, కొమ్ము మనోజ్ లను ట్రాక్టర్‌లతో పాటు ఇసుకను పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు.

నెమ్మాని పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రంలో బాలసభ

- విద్య, ఆరోగ్యం, సైబర్ మోసాలపై అవగాహన

నార్కెట్‌పల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త:

బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని నెమ్మాని ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రంలో సర్పంచ్ కర్నాటి వెంకన్న అధ్యక్షతన బాలసభ



నిర్వహించారు.ఈ సందర్భంగా బాలబాలికలకు విద్య ప్రాముఖ్యత, వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణ, డిజిటల్ వినియోగం, ఇంటర్నెట్ ద్వారా జరిగే మోసాల పట్ల అప్రమత్తంగా ఉండే విధానాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఆన్‌లైన్ మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని, ఇంటర్నెట్‌ను మంచిపనులకు, విద్యాభివృద్ధికి మాత్రమే ఉపయోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సామాజిక అవగాహన, వ్యక్తిగత బాధ్యత, డిజిటల్ భద్రతపై చైతన్యం కల్పించారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

నడిగూడెం, నవంబర్ 14, ప్రభాతవార్త:

స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో శనివారం బాలల దినోత్సవం సందర్భంగా స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. బాలికలు ఉపాధ్యాయులుగా వ్యవహరించిన తీరు ఆకట్టుకుంది. గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి, డిప్యూటీ కార్యదర్శులు, జోనల్ ఆఫీసర్, డిసిఒ, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుల పోస్టులకు బాలికలు చక్కగా తమ విధులను నిర్వర్తించారు. స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న ఇబ్బందులు తమకు అర్థమైనట్లు ఉపాధ్యాయులుగా వ్యవహరించిన బాలికలు అన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని వృత్తి విలువలను పెంపొందించాలని సూచించారు. పాఠశాలలో సౌకర్యాలను ఉపయోగించుకొని అనుకున్న లక్ష్యాన్ని సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. బాలికల బోధనను ఉపాధ్యాయులు పరిశీలించి చక్కగా బోధించిన వారిని ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఘనంగా స్వపరిపాలన దినోత్సవం నడిగూడెం, నవంబర్ 14, ప్రభాతవార్త:స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో శనివారం బాలల దినోత్సవం సందర్భంగా స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. బాలికలు ఉపాధ్యాయులుగా



వ్యవహరించిన తీరు ఆకట్టుకుంది. గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి, డిప్యూటీ కార్యదర్శులు, జోనల్ ఆఫీసర్, డిసిఒ, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుల పోస్టులకు బాలికలు చక్కగా తమ విధులను నిర్వర్తించారు. స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న ఇబ్బందులు తమకు అర్థమైనట్లు ఉపాధ్యాయులుగా వ్యవహరించిన బాలికలు అన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని వృత్తి విలువలను పెంపొందించాలని సూచించారు. పాఠశాలలో సౌకర్యాలను ఉపయోగించుకొని అనుకున్న లక్ష్యాన్ని సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. బాలికల బోధనను ఉపాధ్యాయులు పరిశీలించి చక్కగా బోధించిన వారిని ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

క్రీడా నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

నడిగూడెం, నవంబర్ 14, ప్రభాతవార్త:

స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో శనివారం టేబుల్ టెన్నిస్ రూమ్ ఏర్పాటు చేసి పోటీలను ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టేబుల్ టెన్నిస్ క్రీడల్లో రాణించేందుకు విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. టెన్నిస్ క్రీడను ప్రాక్టీస్ చేసుకునేందుకు మెటీరియల్ అందుబాటులో ఉన్నందున విద్యార్థులు పోటీలో పాల్గొని క్రీడా నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని దేశ ప్రథమ ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి ప్రిన్సిపాల్ పూలమాలలు వేసి



నివాళులర్పించారు. నెహ్రూ ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. బాలల దినోత్సవం ప్రాధాన్యతను ప్రిన్సిపాల్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహాసభలు విజయవంతం చేయాలి

నడిగూడెం, నవంబర్ 14, ప్రభాతవార్త:

ఆల్ ఇండియా కిసాన్ మహాసభ బహిరంగ సభ నల్లగొండలో ఈనెల 15 తారీకు లక్ష మందితో జరుగుతున్నందున జయప్రదం చేయాలని శనివారం పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ ఈ సభలు ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్నందున విజయవంతం చేయాలని కోరారు. రైతు సమస్యలను చర్చించి భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికను రూపొందించనున్నట్లు పేర్కొన్నారు. రైతుల సమస్యల పరిష్కారంలో పాలకులు విఫలమయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కోరుట్ల శ్రీనివాస్, శాఖా కార్యదర్శులు, మండల కమిటీ సభ్యులు ముసుకు



వీరస్వామి, బొడ్డు వెంకటనారాయణ ,మాజీ సర్పంచ్ బెల్లంకొండ హనుమయ్య, బొడ్డులక్ష్మీ శ్రీకాంత్, కొండూరు యాలాద్రి, బొడ్డు మహేష్, జమ్మి ఎల్లయ్య, బెల్లంకొండ లింగస్వామి, కాసా లచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యసాధనకు కృషి చేయాలి

నడిగూడెం, నవంబర్ 14, ప్రభాతవార్త:

బాలల హక్కులకు భంగం కలగనివ్వకుండా బాలల హక్కుల కోసం పరితపించిన మహోన్నత వ్యక్తి దివంగత మాజీ ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ అని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు. శనివారం నడిగూడెం మండల కేంద్రంలో బాలల దినోత్సవం పురస్కరించుకొని దివంగత మాజీ ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాలసభను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలలు ఒక లక్ష్యాన్ని ఎంచుకొని,ఆ లక్ష్యాన్ని చేరుకొనుటకు ఇష్టంతో చదువుకోవాలని, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చే విధంగా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు.విద్యా ఆరోగ్యం,వ్యక్తిగత పరిశుభ్రత, పారిశుద్ధం,పలు అంశాలపై బాలలకు అవగాహన కల్పించారు.బాల సభలో విద్యార్థులు తెలిపిన పలు



సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎలక ఉమారాణి,పల్లె దవఖాన డాక్టర్ హరినాథ్,వార్డెన్ లతీమూన్,వార్డు సభ్యులు కాసాని మాధవి గోపీనాథ్,షేక్ నాజియా రియాజ్,అంగన్వాడి టీచర్లు సవిత, కొండలమ్మ,శకుంతల, స్వర్ణ కుమారి, ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ,,వివో లావణ్య,ఆశా కార్యకర్తలు సునీత, శ్రీ లక్ష్మి జూనియర్ అసిస్టెంట్ వంశీ,విద్యార్థులు పాల్గొన్నారు.

ఏఐకేఎస్ మహాసభలను జయప్రదం చేయాలి

నాగారం నవంబర్ 14 ప్రభాత వార్త.

జిల్లా కేంద్రంలో ఎన్జీ కళాశాలలో ఈనెల-15 నుంచి 18వ తేది వరకు జరిగే అఖిలీలభారత రైతు మహాసభలను జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి దేవరకొండ యాదగిరి కోరారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పోరాటాల పురిటిగడ్డ నల్లగొండలో జరుగుతున్న మహాసభలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, పాలకులు అనుసరిస్తున్న రైతుల వ్యతిరేక విధానాలపై బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సకాలంలో రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించకపోవడంతో పాటు పంటకు గిట్టుబాటు ధరలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. భవిష్యత్తులో



రైతు పోరాటాలను నిర్మయించి బలమైన ఉద్యమాన్ని నిర్మించి రైతులకు భరోసా కల్పించుటకు అనేక తీర్మానాలను ఈ మహాసభలలో చేస్తారని తెలిపారు. నేడు జరిగే బహిరంగ సభకు అఖిల భారత నాయకులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐఎం నాయకుడు వెంకటేశ్వర్లు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అనంతల మల్లయ్య, సోమయ్య, కడియం కుమార్ తదితరులు పాల్గొన్నారు.



చిలుకూరులో ఘనంగా శ్రీ అయ్యప్ప స్వామి నగర సంకీర్తన

చిలుకూరు, నవంబర్ 14, ప్రభాతవార్త:

చిలుకూరు మండల కేంద్రంలో కాంపాటి గురవయ్య గురు స్వామి 18 వ పడి శ్రీ అయ్యప్ప స్వామి మహా మండలి పడిపూజ సందర్భంగా చిలుకూరు గ్రామంలోని ప్రధాన కూడలిలో శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం పీఠం శ్రీ అయ్యప్ప స్వామి భక్త బృందం కొత్త చిలుకూరు ఆధ్వర్యంలో(నగర సంకీర్తన) గ్రామ ఊరేగింపు ను శనివారం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా జేజే నగర్ కాలనీలోని గురవయ్య స్వామి ఇంటి నుండి 108 దివ్య జ్యోతులతో అయ్యప్ప స్వామి గ్రామ ఊరేగింపు ప్రారంభమై చిలుకూరు గ్రామంలోని ప్రధాన వీధుల్లో శ్రీ అయ్యప్ప స్వామి గ్రామ ఊరేగింపు (నగర సంకీర్తన) వైభవంగా కొనసాగింది, ఈ కార్యక్రమంలో శ్రీ అయ్యప్ప స్వాములు, శివ స్వాములు, నరసింహ స్వాములు, మహిళా భక్తులు పాల్గొన్నారు. చీ

జీపీలలో ప్రత్యేక బాల గ్రామసభలు

నాగారం నవంబర్ 14 ప్రభా త వార్త.

బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని పసునూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం ప్రత్యేక బాల గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కమటం సునీత శ్రీనివాస్ మాట్లాడుతూ వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళికలో భాగంగా బాల గ్రామసభను నిర్వహించినట్లు తెలిపారు. బాలల, విద్యార్థులను గుర్తించి గ్రామ హక్కులు పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మోడల్స్కూల్ ప్రిన్సిపల్ వేముల బాలురాజు, జడ్పీహెచ్ఎస్, పీఎస్ హెచ్ఎంలు ఎర్ర హరికిషన్, వెంకన్న, పంచాయతీ కార్యదర్శి నజీర్, విద్యార్థులు, జీపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

నాగారం నవంబర్ 14 ప్రభాతవార్త



మండల పరిధిలోని ఫణిగిరి మేరీ మదర్ పాఠశాలలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం బాలల దినోత్సవ వేడుకలను, క్రీడా పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగారం సర్కిల్ సీఐ నాగేశ్వర్రావు పాఠశాలలో నిర్వహించిన క్రీడలను ప్రారంభించి మాట్లాడుతూ బాలలే దేశ భవిష్యత్తు అని, విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదువుతూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. క్రీడలు విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి, శారీరక దారుఢ్యం, జట్టుగా పనిచేసే నైపుణ్యాలను పెంపొందించేందుకు ఎంతో దోహదపడుతాయన్నారు. అనంతరం విద్యార్థులకు పరుగు పందెం, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ తదితర క్రీడా పోటీలను నిర్వహించారు. అలాగే విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ రోజ్ మేరీ, మేనేజర్ సిస్టర్ రీనా జేవియర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

మోతె నవంబర్14 ప్రభాతవార్త.

.మండలంలోని సర్వారం గ్రామంలో అరుణ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు ఏలూరు వెంకటేశ్వరరావు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి చూపు ప్రతి ఒక్కరి జీవితంలో ఎంతో అమూల్యమైనదని, కంటి ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన నేత్ర వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయ మన్నారు.కార్యక్రమంలో సర్పంచి మూడు నగేష్, ఉపసర్పంచి పల్లు మల్సూర్, గ్రామ పెద్దలు మిక్కిలినేని పురుషోత్తమరావు, వార్డు సభ్యుడు వడ్డె మల్సూర్, డాక్టర్ లు బాషానాయక్, చామంతి, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

నేటి బాలలే రేపటి పౌరులు

- దేశ భవిష్యత్తు అంటే దేశాన్ని గొప్పగా నడిపించే నాయకులు చిన్నారుల నుండే వస్తారు

- స్థానిక సర్పంచ్ పగడాల పున్నమ

- తిరుమలగిరి పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు

తిరుమలగిరి (సాగర్) నవంబర్ 14ప్రభాతవార్త :

స్థానిక సర్పంచ్ పగడాల పున్నమ సైదులు ఆధ్వర్యంలో స్థానిక ఎంపీపీస్ అదేవిదంగా పీఎం శ్రీ జిల్లా పరిషత్ కేజీబీవీ పాఠశాలలో మండల విద్య అధికారి కొనమంచిలి శ్రీనివాస్‌తో కలిసి బాలల దినోత్సవం చిన్నారుల తో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు మన దేశ మొదటి ప్రధాన మంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పుట్టినరోజు. సందర్భంగా ఆయనకి పిల్లలంటే చాలా ఇష్టం. అని పిల్లలు అంటే ఆయనకు ప్రాణం, అని బాల దినోత్సవం జరుపుకుంటున్నాం అన్నారు పిల్లలు ఆయన్ని ప్రేమగా చాచా నెహ్రూ అని పిలిచే వారు అంట. అన్నారు ఈనాటి బాలలే రేపటి పౌరులు,అని నెహ్రు అన్నారు దేశ భవిష్యత్తు అంటే దేశాన్ని గొప్పగా నడిపించే నాయకులు అని మీ లాంటి చిన్నారుల నుంచే వస్తారని ఆయన గట్టిగా నమ్మేవారు. అన్నారు పాఠశాలలో ని వికలాంగ విద్యార్థులకు సన్మానం నిర్వహించి వారికి భోజనం సదుపాయం కల్పించారు. అదేవిదంగా మండల విద్య అధికారి మాట్లాడుతు పిల్లలు అందరూ మంచి విద్యను అభ్యసించాలని, సంతోషంగా ఎదగాలనిబాల్యం అనేది భగవంతుడు మనకు ఇచ్చిన అత్యంత అమూల్యమైన వరం. అని ఈ సమయంలోనే మనం మంచి అలవాట్లు నేర్చుకోవాలి, పెద్దలను,



గురువులను గౌరవించాలి, శ్రద్ధగా చదువుకోవాలి. కేవలం పుస్తకాల చదువులే కాకుండా క్రీడలు,సృజనాత్మకతలో కూడా ముందుకు సాగాలి. మన ఉపాధ్యాయులు తల్లిదండ్రులు మనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడుతూ, మన దేశం గర్వపడేలా మంచి పౌరులుగా ఎదగడమే చాచా నెహ్రూకి మనం ఇచ్చే నిజమైన నివాళి. అన్నారు ఈ కార్యక్రమంలో 4వ వార్డు మెంబర్ పసుపులేటి కృష్ణ ప్రధానోపాధ్యాయులు జి మాధవి ఉపాధ్యాయులు సులోచన ప్రభాకర్ రెడ్డి రావుల విజయలక్ష్మి,హైస్కూల్ కేజీబీవీ ఎస్ఓ ముతోజు కవిత ఇంచార్జి హెడ్ మాస్టర్ అమృత్తయ్య లక్ష్మి రామ్ గౌసియా కుమారస్వామి స్వర్ణరేఖ అభినయ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ తేజ ఆయా వన్నెకంటి అనిత అంగన్వాడీ రమణ ఆశ వర్కర్లు ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

పి ఎం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్లో ఘనంగా బాలల దినోత్సవం

నిడమనూరు ప్రభాతవార్త నవంబర్14:



నిడమనూరు మండల కేంద్రంలోని పీఎం శ్రీ తెలంగాణ ప్రభుత్వ మోడల్ స్కూల్లో (టీజీఎంఎస్)లో భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవాన్ని శనివారంఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి పాఠశాల



ప్రిన్సిపల్ జె. శ్రీనివాస్ రెడ్డి నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల పట్ల నెహ్రూ కు ఉన్న అపారమైన ప్రేమ, విద్య దేశ నిర్మాణం పై ఆయనకున్న దా ర్శనికతను గుర్తు చేశారు. విద్యార్థులు శ్రద్ధగా చదివి బాధ్యతగల పౌరులుగా ఎదగాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు,పాటలు,నృత్యాలు, క్విజ్, పాటల పోటీలు ఉత్సాహంగా నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఏఐకేఎస్ మహాసభల ను విజయవంతం చేయాలి

త్రిపురారం, నవంబర్ 14. ప్రభాతవార్త:



బిజెపి నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక చర్యలు నిరసిస్తూ ఈనెల 15న నల్లగొండ పట్టణంలో నిర్వహించనున్న ఏఐకేఎస్ 36వ మహాసభలను విజయవంతం చేయాలని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దైద శ్రీను అన్నారు. మహాసభలను విజయవంతం చేయాలంటూ శుక్రవారం మండల కేంద్రంలో మహాసభలకు సంబంధించి 36 జెండాలను, బహిరంగ సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్ష, కార్య దర్శులు కొప్పు వెంకన్న, గోగులయిద్దయ్య, సిహెచ్ రామచంద్రు, వీరారెడ్డి, జానకమ్మ, కందుకూరి రమేష్, మంగమ్మ, ఎస్ కె జానీ తదితరులు న్నారు.

ఘనంగా బాలల దినోత్సవం

త్రిపురారం, నవంబర్ 14. ప్రభాతవార్త:



భారతదేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ(చాచా) జయంతి సందర్భంగా నిర్వహించిన బాలల దినోత్సవం శుక్రవారం పలు విద్యాసంస్థలు ఘనంగా నిర్వహించారు. బాలల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం బాలల హక్కుల పరిరక్షణ, వారి భద్రత, సంరక్షణ తదితరపలు ప్రధాన అంశాలతో స్థానిక సర్పంచుల ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. మండల కేంద్రంలోని ఆల్ఫా ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బాలల దినోత్సవ కార్యక్రమంలో పలు సాంస్కృతిక, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణలతో ప్రత్యేక ఆకర్షణతో దుస్తులు ధరించి తమ ప్రతిభను ప్రదర్శించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపల్ ఎంఎస్ సలీం, కరస్పాండెంట్ ఫాతిమా చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

ఎల్లారెడ్డిగూడెంలో బాలల దినోత్సవ వేడుకలు

- చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

- సర్పంచ్ లింగస్వామి

నార్కెట్‌పల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త :

బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని నార్కెట్‌పల్లి మండలం ఎల్లారెడ్డిగూడెం గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ ఎల్లెందుల లింగస్వామి అధ్యక్షతన బాలల ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని, విద్యార్థులు డ్రగ్స్, మద్యం, ధూమపానం వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రులకు, గ్రామానికి



మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వడ్డే అండమ్మ, వార్డు సభ్యులు, జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు హిమజ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, గ్రామ నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ వార్త

సత్యనారాయణ స్వామి దేవాలయంలో దీపలక్ష్మి పూజ

నాగార్జునసాగర్ ప్రభాతవార్త నవంబర్ 14:



కార్తీక మాసం సందర్భంగా శనివారం నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ లోని శ్రీ రమాసహిత సత్యనారాయణ స్వామి దేవాలయంలో దీపలక్ష్మీ పూజను ఆలయ పూజారులు రాధాకృష్ణమాచార్యులు, రామాంజాచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్తీకమాసం హరిహరులకు ప్రీతికరమైన దామోదర మాసం అన్నారు. కార్తీక మాసం సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. దానిలో భాగంగా శనివారం రాత్రి దేవాలయంలో దీప లక్ష్మీ పూజ నిర్వహించిన అనంతరం ఆలయం ప్రాంగణంలో 108 దీపాలు వెలిగించారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు పాల్గొన్నారు.

యాసంగి సీజన్‌లో వరికి బదులుగా ఆరుతడి పంటలు సాగు చేయండి

-ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ పథకాలను సద్వినియోగం చేసుకోండి

-పీఏ పల్లి సర్పంచ్ వంగాల శ్రీనివాస్ రెడ్డి

పెద్ద అడిశర్లపల్లి, 14 నవంబర్ ప్రభతవార్త:



ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో యాసంగి సీజన్‌లో రైతులు వరి సాగుకు బదులుగా మెట్ట, ఆరుతడి పంటలను సాగు చేయాలని పీఏ పల్లి గ్రామ సర్పంచ్ వంగాల శ్రీనివాస్ రెడ్డి కోరారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ. యాసంగి సీజన్‌లో కూరగాయలు, పెసర, వేరుశనగ తదితర ఆరుతడి పంటలు సాగు చేసుకునే రైతులకు ప్రభుత్వం సబ్సిడీపై విత్తనాలు అందించేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. అలాగే రైతులకు అవసరమైన స్ప్రింక్లర్లు, డ్రిప్ పరికరాలు, భూమిలో వేసే పైపులను కూడా ప్రభుత్వ సబ్సిడీపై అందించడం జరుగుతుందని వెల్లడించారు. ఉదాహరణకు పది మంది రైతులు పెసర లేదా వేరుశనగ సాగు చేయడానికి ముందుకు వస్తే, వారి వివరాలను ప్రభుత్వానికి అందజేసి సబ్సిడీపై విత్తనాలు అందించే అవకాశం ఉందని తెలిపారు. కూరగాయల విత్తనాలు కూడా సబ్సిడీపై అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. రైతులు సమర్పించాల్సిన పత్రాలు:పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్. ఆధార్‌కార్డు జిరాక్స్. సాగుచేయాలనుకుంటున్న పంట వివరాలు. ఆసక్తి గల రైతులు పై పత్రాలను గ్రామపంచాయతీ కార్యాలయంలో అందజేయాలని సర్పంచ్ సూచించారు. ప్రస్తుతం సూపర్ ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని వరి సాగును తగ్గించి, తక్కువ నీటితో సాగు చేసుకునే ఆరుతడి పంటల వైపు రైతులు మొగ్గు చూపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ పథకాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఘనంగా బాలల దినోత్సవం

పెద్దవూర, నవంబర్ 14, ప్రభాతవార్త :



మండల పరిధిలోని చింతపల్లి గ్రామపంచాయతీలో గవర్నమెంట్ స్కూల్లో బాలల దినోత్సవం.. సందర్భంగా శనివారం స్థానిక సర్పంచ్ జటావత్ రవి నాయక్ పాల్గొని బాలల దినోత్సవ విశిష్టతను,ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జానపాటి యాదవ్, సెక్రటరీ రామ కృష్ణ, వార్డు నెంబర్లు ఆడేపు సైదులు, కమ్మే బాలు తదితరులు పాల్గొనన్నారు.

చండూరులో అయ్యప్ప స్వామి విగ్రహాల ఊరేగింపు

– భక్తిశ్రద్ధలతో పురవీధుల్లో స్వామివారి విగ్రహాల ప్రదర్శన

చండూరు,నవంబర్14,ప్రభాతవార్త:

చండూరు మున్సిపాలిటీలో నిర్వహిస్తున్న అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారి విగ్రహాలను పట్టణ పురవీధుల గుండా భక్తిశ్రద్ధలతో ఊరేగించారు.అయ్యప్ప స్వాములు దీక్షా వస్త్రాలు ధరించి, స్వామివారి విగ్రహాలతో పట్టణంలోని ప్రధాన వీధులు,కాలనీలగుండా భక్తిభావంతో ఊరేగింపులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా అయ్యప్ప నామస్మరణలు, భజనలు,స్వామియే శరణం అయ్యప్ప అంటూ చేసిన నినాదాలతో పట్టణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ప్రతి వీధిలోని ప్రజలు స్వామివారికి భక్తితో స్వాగతం పలుకుతూ దర్శించుకున్నారు.స్వామివారి ఆశీస్సులు పట్టణ ప్రజలందరిపై ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని అయ్యప్ప



స్వాములు ఆకాంక్షించారు.విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాల సందర్భంగా పట్టణమంతా భక్తిమయంగా మారింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోటి శ్రీనివాసులు,గురు స్వాములు కట్ట అంజయ్య బొమ్మరబోయిన వెంకటేశం,దోటి వెంకటేశం,ఐత రాజు.మల్లేష్,గురు స్వాములు ,అయ్యప్ప స్వాములు,భక్తులు,మహిళలు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మునుగోడు వార్త

రెయిన్ బో పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

కొండమల్లేపల్లి,నవంబర్14,ప్రభాతవార్త:



కొండమల్లేపల్లి పట్టణంలోని సాగర్ రోడ్డులో గల రెయిన్‌బో ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో “మన భారత” ట్రస్ట్ ఆధ్వర్యంలో జవహర్ లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకుని బాలల దినోత్సవ వారోత్సవాలు నిర్వహించారు.ఈవారోత్సవాల్లో భాగంగా శనివారం పాఠశాల యాజమాన్యం వ్యాసరచన,వక్తృత్వం,వేషధారణ,సంగీతం,నృత్యం,పాటలు, రకరకాల ఆటలపోటీలు నిర్వహించగా,ఈకార్యక్రమాల్లో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమలోని సృజనాత్మకతను, కళానైపుణ్యాలను ప్రదర్శించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎం.ఆనంద్‌రెడ్డి మాట్లాడుతూ పిల్లలలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడం,వారిలో సృజనాత్మకత,నాయకత్వ లక్షణాలు పోటీ తత్వాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ షేక్ సుల్తానా, బాలయ్య, యుగేందర్, విజయలక్ష్మి, సంధ్య, మాధవి, ఉమ, శ్వేతారెడ్డి, సువర్ణ, నాగమణి, మహేశ్వరి, నాగరాణి, ధనలక్ష్మి, నిఖిత, సరస్వతి, సుజాత, స్వాతి, అనంత లక్ష్మి, కావ్య, అనిత, శోభారాణి, శ్రీచందన.జహీరా, అఖిల, డాన్స్ మాస్టర్ చిన్నలతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో హనుమాన్ చాలీసా పారాయణం

–పూర్తయిన 16వ వారం,భారీ ఎత్తున పాల్గొన్న హనుమాన్ భక్తులు

కొండమల్లేపల్లి,నవంబర్14,ప్రభాతవార్త:



కొండమల్లేపల్లి పట్టణంలోని ప్రముఖ శ్రీ సీతారామచంద్రమౌళీశ్వర ఆంజనేయ స్వామి అయ్యప్ప దేవాలయంలో గత 16 వారాలుగా ప్రతి శనివారం హనుమాన్ చాలీసా పారాయణం ఘనంగా నిర్వహిస్తున్నారు.ఈ హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమాన్ని విశ్వహిందూ పరిషత్, హనుమాన్ శక్తి జాగరణ సమితి,గాయత్రి పరివార్ సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఆంజనేయస్వామి భక్తులు శనివారం హనుమాన్ చాలీసా పారాయణంలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా ప్రముఖ పురోహితులు పాల లగణపతి శర్మ,హనుమాన్ గురు స్వామి భక్తుల పరమేశ మాట్లాడుతూ హనుమాన్ చాలీసా పారాయణం పఠించడంలో భూతప్రేత పిశాచాలు దరిచేరవన్నారు. ప్రతి ఒక్కరూ తలపెట్టే శుభకార్యాలలో,చేసే పనులలో మంచి జరుగుతుందని, ధైర్య సాహసాలు పునికిపుచ్చుకుంటాయన్నారు.హనుమంతుడిని ఒక్కడిని పూజిస్తే పలుదేవతలను పూజించిన పుణ్యం దక్కుతుందన్నారు.భక్తితో పారాయణం చేసిన భక్తులకు తమ కోరికలను నెరవేరుస్తాడని సూచించారు. శనివారం ఉదయం ఆంజనేయ స్వామి మూలవిరాట్ కి అభిషేకం, అలంకరణ చేసి భక్తిశ్రద్ధలతో ప్రదక్షిణలు అనంతరం హనుమాన్ చాలీసా పారాయణం పఠించారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ మాలాధారణ స్వాములతో పాటు వింజమూరు సత్యనారాయణ,ఏరుకొండ రాము, నేలంటి వెంకటేశ్వర్లు, మల్లికార్జున్, ఉప్పల సరస్వతి నారాయణ, వెంకటేష్, మహేశ్వర్ రెడ్డి, జయ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

కొండమల్లేపల్లి,నవంబర్14,ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని పలు పాఠశాలల్లో బాలల దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగా చిన్నఆదిశర్లపల్లి గ్రామంలోని నంజీవని పాఠశాలలో నిర్వహించిన వేడుకలకు ఆ గ్రామ సర్పంచ్ పందుల వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడా రంగంలో నైపుణ్యం సాధించాలన్నారు. సెల్ ఫోన్లకు, ఆన్ లైన్ గేమింగ్‌లకు బానిసలు కాకుండా సహజ సిద్ధమైన వివిధ క్రీడల్లో ప్రతిభ చాటాలన్నారు.ఈ కార్యక్రమంలో రెయిన్ బో పాఠశాల కరస్పాండెంట్ ఆనంద్ రెడ్డి,నంజీవని పాఠశాల ప్రిన్సిపల్ కే.రాజు,ప్రాథమిక పాఠశాల హెచ్ఎం రవి,పంచాయతీ కార్యదర్శి గుండాల వెంకటయ్య,ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీ లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

నాంపల్లి,నవంబర్14,ప్రభాతవార్త:



నాంపల్లి మండల కేంద్రంలోని స్థానిక గాంధీజీ విద్యాసంస్థల్లో భారత తొలి ప్రధానమంత్రి,స్వాతంత్ర్య సమరయోధుడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో నెహ్రూ చిత్రపటానికి ట్రస్మా జిల్లా అధ్యక్షులు,గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు,డైరెక్టర్ కర్నాటి నాగరాజు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు.విద్యార్థులు వివిధ రకాల వేషధారణలతో అలరించారు.చిన్నారులు రంగురంగుల దుస్తులు ధరించి తమ ప్రతిభను చాటుకున్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు,వివిధ వినోద కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థుల ఉత్సాహం,వారి ప్రతిభతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలంటే జవహర్‌లాల్ నెహ్రూకు ఎంతో ప్రేమాభిమానాలు ఉండేవని,అందుకే ఆయన జన్మదినాన్ని బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని,విద్యార్థులు చిన్ననాటి నుంచే క్రమశిక్షణ, పట్టుదల, సేవాభావం అలవర్చుకొని ఉన్నతలక్ష్యాలను సాధించాలని సూచించారు. చదువుతోపాటు క్రీడలు,సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక తను వెలికితీయడంతోపాటు వారిలో ఆత్మవిశ్వాసం,నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు ఇలాంటి వేడుకలు ఎంతగానో దోహదపడ తాయని పేర్కొన్నారు.అనంతరం విద్యార్థుల ప్రదర్శనలను అభినందించి,బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొనడంతో వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సరికొండ వెంకన్న, పాఠశాల ప్రిన్సిపల్స్ మద్ది వెంకటేశ్వర్లు, చిలుకూరి రామేశ్వరి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు,విద్యార్థినీ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు లేకుండా వెంచర్ల నిర్వహణ

– చర్యలు తీసుకోవాలని భూముల పరిరక్షణ సమితి వినతి

మర్రిగూడ,నవంబర్14,ప్రభాతవార్త:

నల్గొండ జిల్లా మర్రిగూడ మండలం తమ్మడపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా వెంచర్లు నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ భూముల పరిరక్షణ సమితి తెలంగాణ్ణ ప్రతినిధులు గ్రామ పంచాయతీ కార్యదర్శికి శనివారం వినతిపత్రం సమర్పించారు.తమ్మడపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వే నంబర్లు 68,69,76,79లలో ఎటువంటి ప్రభుత్వ లేదా పంచాయతీ అనుమతులు లేకుండా అక్రమంగా వెంచర్లు నిర్వహిస్తున్నారని సమితి ఆరోపించింది. ఎలాంటి అనుమతులు తీసుకోకుండా వెంచర్లు వేయడం వల్ల గ్రామ పంచాయతీకి,ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి భారీగా నష్టం వాటిల్లుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయంపై ఇప్పటికే అధికారుల దృష్టికి తీసుకెళ్లామని,తక్షణమే స్పందించి అక్రమ వెంచర్ నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని భూముల



పరిరక్షణ సమితినల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు చిన్నోళ్ల చిన్న పంచాయతీ



కార్యదర్శిని కోరారు.

పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో టెండర్ల ద్వారా భారీ ఆదాయం

– తలనీలాల టెండర్ రూ.2.75 కోట్లు

– పూల విక్రయ హక్కు రూ.8.50 లక్షలకు కైవసం

నార్కట్‌పల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త :





నల్గొండ జిల్లా నార్కట్‌పల్లి మండలం చెరువుగట్టు గ్రామంలోని శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం దేవస్థాన కార్యనిర్వహణాధికారి కార్యాలయం ఎదుట ఆలయంలోని పలు హక్కులకు హెచ్1, ఎల్1 టెండర్ల ప్రక్రియ నిర్వహించారు. ఈ టెండర్ల ద్వారా దేవస్థానానికి గత ఏడాదితో పోలిస్తే అధిక ఆదాయం సమకూరింది. **తలనీలాల టెండర్‌కు భారీ పోటీ :** తలనీలాలు సేకరించి విక్రయించే హక్కు కోసం నిర్వహించిన బహిరంగ వేలంలో ఐదుగురు, సీల్డ్ టెండర్‌లో నలుగురు పాల్గొన్నారు. బహిరంగ వేలంలో రూ.2,61,51,000 పలుకగా, సీల్డ్ టెండర్‌లో రూ.2,75,00,000 అత్యధిక ధర పలికింది. దీంతో శ్రీ భాస్కర హెయిర్ అండ్ ఎంటర్‌ప్రైజెస్ సంస్థ ఈ టెండర్‌ను దక్కించుకుంది. గత ఏడాదితో పోలిస్తే ఈసారి రూ.25 లక్షల అదనపు ఆదాయం సమకూరింది. ఈటెండర్ ప్రక్రియలో ఎవరూ పాల్గొనలేదు.

పూల విక్రయ హక్కు రూ.8.50 లక్షలకు : దేవస్థానంలో పూల విక్రయ హక్కు కోసం నిర్వహించిన బహిరంగ వేలంలో ఇద్దరు, సీల్డ్ టెండర్‌లో నలుగురు పాల్గొన్నారు. బహిరంగ వేలంలో లింగస్వామి రూ.6,50,000 ధర పలకగా, సీల్డ్ టెండర్‌లో బోగరి రవీందర్ రూ.8,50,001 అత్యధిక ధర కోట్ చేసి టెండర్‌ను దక్కించుకున్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈసారి రూ.2,94,501 అధిక ఆదాయం సమకూరింది.మిగిలిన టెండర్లకు ఆశించిన స్థాయిలో ధరలు రాకపోవడంతో వాటిని వాయిదా వేసినట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో నల్గొండ సహాయ కమిషనర్ కార్యాలయం నుంచి సూపర్వైజింగ్ ఆఫీసర్ వెంకట్ రాజు, దేవస్థాన కార్యనిర్వహణాధికారి మోహన్ బాబు, దేవస్థాన చైర్మన్ వారాల రమేష్, ధర్మకర్తల మండలి సభ్యులు, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

సాందీపనిలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

కట్టంగూర్, నవంబర్ 14, ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని సాందీపని ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోగుల రాములు గౌడ్ దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ఘనం నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడు తూ నెహ్రూ జీవిత విశేషాలను, చిన్నారుల పట్ల ఆయనకు ఉన్న అమితమైన ప్రేమను విద్యార్థు లకు వివరించారు. బాలలు నెహ్రూ ఆశయాలకు అనుగుణం గా నడుచుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో భాగంగా



విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. చిన్నారుల ఆటపాటలు, నృత్యాలు, ఉపన్యాసాలు ఆహూతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రేణుక, నారిగా మంగ, కోమటి పద్మ, శ్రీలేఖ్య, సునీత, మాధవి, పావని, సబిత, శిరీష, విజయలక్ష్మి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మండలవ్యాప్తంగా ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

నార్కెట్‌పల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త :



భారత తొలి ప్రధానమంత్రి, బాలల ప్రియుడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని నార్కెట్‌పల్లి మండలవ్యాప్తంగా శనివారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల పాఠశాలల్లో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి నెహ్రూకు ఘనంగా నివాళులర్పించారు.

నార్కెట్‌పల్లి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో వేడుకలు : నార్కెట్‌పల్లి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్ ఆధ్వర్యంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బాలల గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలలే భావిభారత పౌరులు,వారి అభివృద్ధి దేశ అభివృద్ధి అని అందుకు రాష్ట్ర ప్రభుత్వం విద్యా విధానంలో అనేక సంస్కరణలను తీసుకువస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు జిల్లా మహేష్, నాయకులు బషీర్, పంచాయతీ కార్యనిర్వహణ అధికారి రవికుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణ వెల్లెంలలో: నార్కట్‌పల్లి మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ చిరుమర్తి ధర్మయ్య మాట్లాడుతూ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవడంతో పాటు దేశానికి సేవ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరిత, ఉపాధ్యాయుడు అంజయ్య, వాలంటీర్లు పరుశురామ్, ప్రమీన, విద్యార్థులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో ప్రత్యేక కార్యక్రమాలు: మండలంలోని ఎల్లారెడ్డిగూడెం, నెమ్మాని తదితర గ్రామాల్లోని పాఠశాలల్లో కూడా బాలల దినోత్సవ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని నెహ్రూ చిత్రపటాలకు నివాళుల ర్పించారు.బాలల దినోత్సవ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బాలలే భావి భారత పౌరులని, వారి విద్య,ఆరోగ్యం,అభివృద్ధికి ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. బాలల అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.

దక్షిణ భారత చరిత్ర కాంగ్రెస్‌లో విస్తృత చర్చలు

– 650 పరిశోధన పత్రాల సమర్పణ

నార్కట్పల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త :



మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న 45వ దక్షిణ భారత చరిత్ర కాంగ్రెస్ రెండో రోజు శనివారం సాంస్కృతిక, సామాజిక, రాజకీయ, ఆర్థిక అంశాలపై పరిశోధకులు విస్తృతంగా చర్చించారు. ఏడు ప్యానెళ్లలో పరిశోధన పత్రాలను సమర్పించారు.సదస్సుకు మొత్తం 1,022 మంది నమోదు చేసుకోగా, 830 మంది పరిశోధన పత్రాల సమర్పణకు పేర్లు నమోదు చేసుకున్నారని నిర్వాహకులు ఆచార్య విజయబాబు తెలిపారు. రెండో రోజు ముగిసే నాటికి 650 పరిశోధన పత్రాల సమర్పణ పూర్తయిందన్నారు. కేరళ, తమిళనాడు రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో పరిశోధకులు హాజరయ్యారని పేర్కొన్నారు.ప్రత్యేక ఉపన్యాసాల్లో జస్టిస్ పార్టీ పాత్ర, విశ్వకర్మల సామాజిక, ఆర్థిక స్థితిగతులు, తమిళనాడులో ఉన్నత విద్యారంగంలో ముస్లింల పాత్ర తదితర అంశాలపై చర్చించారు. సదస్సులో సమర్పించిన పరిశోధన పత్రాలను గ్రంథరూపంలో ప్రచురించనున్నట్లు స్థానిక కార్యదర్శి డాక్టర్ పనస రామకృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆచార్య విక్టర్‌బాబు, ఆచార్య సదాశివన్, ఆచార్య మస్తాన్‌వలి, డాక్టర్ అరుణప్రియ, డాక్టర్ షరీఫ్, డాక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కట్టంగూర్‌లో నేడు మెగా జాబ్ మేళా

– సర్పంచ్ ముక్కాముల శ్యామల శేఖర్

కట్టంగూర్, నవంబర్ 14, ప్రభాతవార్త :

నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే లక్ష్యంతో ఆపద్బాంధవ్ ఫౌండేషన్ నల్లగొండ ఆధ్వర్యంలో ఎస్.బి. ఎంటర్‌ప్రైజెస్ జాబ్ మేళా జరగనుందని కట్టంగూర్ సర్పంచ్ ముక్కాముల శ్యామల శేఖర్ తెలిపారు.ఈ మేళా ఆదివారం ఉదయం గంటలకు కట్టంగూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రారంభం కానుందని, రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ (కొంగర కలాన్) లోని ఇయర్‌బడ్స్ తయారీ కంపెనీలో అసెంబ్లీ ఆపరేటర్ ఉద్యోగాల భర్తీ కోసం ఈ ఇంటర్వ్యూలు నిర్వహిస్తు న్నారని, పదో తరగతి, ఇంటర్, డిగ్రీ ఉత్తీర్ణులై 18 ఏళ్ల నిండిన యువతీ యువకులు ఈ ఉద్యోగాలకు అర్హులని, ఎంపికైన వారికి నెలకు రూ.19,288 ల వేతనం లభిస్తుందని, ఇందులో మహిళా అభ్యర్థులకు అధికంగా ఖాళీలు ఉండగా, పురుషులకు పరిమిత సంఖ్యలో అవకాశాలు ఉన్నాయని, ఆసక్తి గల అభ్యర్థులు తమ విద్యార్హత సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్‌బుక్ మొదటి పేజీ జిరాక్స్, పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు మరియు సొంత పెన్నుతో ఇంటర్వ్యూలకు హాజరు కావాలని సూచించారు. కట్టంగూర్ గ్రామంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.



లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత బీపీ, షుగర్ పరీక్షల శిబిరం

కట్టంగూర్, నవంబర్ 14, ప్రభాతవార్త :



కట్టంగూర్ మండల కేంద్రంలోని కోట మైసమ్మ బజార్‌లో శనివారం లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ఆధ్వర్యంలో ఉచిత బీపీ, షుగర్ పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. నాల్గవ వార్డు సభ్యులు ఏకుల సుజాత సైదులు దంపతుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కొనసాగింది. ఈ శిబిరంలో వైద్యులు చిత్రం నర్సింహా, బంటు విక్రమ్ లు సుమారు 100 మందికి పైగా స్థానికులకు బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్య పరిస్థితిని బట్టి తగిన సలహాలు, సూచనలు అందించారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ అధ్యక్షులు గుడిపాటి శివప్రసాద్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో భవిష్యత్తులోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు. వృద్ధులు, మధుమేహం, రక్తపోటు సమస్యలు ఉన్నవారు ఈ ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ అధ్యక్షులు గుడిపాటి శివప్రసాద్, కోశాధికారి కల్లూరి వెంకటేశ్వర్లు, అడ్వైజర్ రెడ్డిపల్లి సాగర్, బొడ్డుపల్లి వెంకన్న, సంయుక్త కార్యదర్శి పోగుల రాములు, శ్రీపాద నందకుమార్, శ్రీపాద రామకృష్ణ చారి, రాపోలు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మాండ్రలో ఘనంగా శ్రీ ఆంజనేయ స్వామి మాలధారణ

నార్కట్‌పల్లి, 14, ప్రభాతవార్త:




నార్కట్‌పల్లి మండలం మాండ్ర గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో కార్తీక శనివారం సందర్భంగా శనివారం మాలధారణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఆలయ అర్చకులు బ్రహ్మశ్రీ ఉత్తరపల్లి నరసింహాచార్యుల ఆధ్వర్యంలో తొలుత స్వామివారికి సింధూర లేపనం, ఉత్సవమూర్తికి పంచామృత అభిషేకం, ఆకుపూజ, శతనామార్చన నిర్వహించారు.అనంతరం గురుస్వామి ఉత్తరపల్లి నరసింహాచార్యులు మాలమంత్రం పఠిస్తూ భక్తులకు మాలధారణ చేశారు. ఈకార్యక్రమంలో గురుస్వామి గురుజ రాములు,గురుజ వీరస్వామి, ఆలుదాస్ రాజు,ఆలుదాస్ శివ, జేరిపోతుల స్వామి, మల్లెబోయిన అయ్య, లాలు ప్రసాద్ యాదవ్, కుమ్మరికుంట్ల సత్తయ్య, రమేష్, లింగస్వామి, దొండ మహేష్,జడిగ శివ,యాదయ్య,మల్లెబోయిన రామలింగయ్య తదితరులతో పాటు భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలి

– నేర సమీక్ష సమావేశం లో
జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్.

నల్గొండ ప్రతినిధి, ప్రభాతవార్త, నవంబర్ 14:





జిల్లాలో నేరనియంత్రణ, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, నేరాలనివారణ కు చేపడుతున్న చర్యలు, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం తదితర అంశాలపై జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్, పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో నమోదవుతున్న నేరాల తీరును, కేసుల దర్యాప్తు పురోగతిని సమగ్రంగా సమీక్షించిన ఎస్పీ, ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి, నిందితులకు శిక్ష పడే విధంగా పక్కా ఆధారాలను సేకరించాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, కేసుల పరిష్కారంలో నాణ్యతతో పాటు నిర్ణీత కాలపరిమితిని తప్పనిసరిగా పాటించాలని సూచించారు. కేసుల దర్యాప్తును మరింత శాస్త్రీయంగా, పారదర్శకంగా, సమర్థవంతంగా చేపట్టేందుకు “ఈసాక్ష్య” యాప్‌ను ప్రతి దర్యాప్తు అధికారి తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ ఆదేశించారు. కేసు దర్యాప్తులో భవిష్యత్‌లో ఎలాంటి సందేహాలకు తావులేకుండా ఆధారాలను పద్ధతిగా భద్రపరచడంతో పాటు, కోర్టులో నిందితులకు శిక్షపడే విధంగా దర్యాప్తు ప్రక్రియను శాస్త్రీయ ఆధారాలతో బలోపేతం చేయాలన్నారు. పోలీస్ స్టేషన్లలో రికార్డుల నిర్వహణ, కేసుల వివరాల నమోదు, దర్యాప్తు పురోగతి, సిసిటిఎన్ఎస్, ఈసాక్ష్యవంటి సాంకేతిక వ్యవస్థల వినియోగంపై అధికారులకు పలు సూచనలు చేశారు. కేసులకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు సక్రమంగా నమోదు చేసి, అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని తెలిపారు. నేరాల నియంత్రణతో పాటు ముందస్తు నేర నివారణకు పాతనేరస్తులు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిరంతరం నిఘాకొనసాగించాలని, అనుమానాస్పద కార్యకలాపాలపై తక్షణమే స్పందించాలని సూచించారు. నేరాలు జరిగిన తర్వాత స్పందించడంతో పాటు నేరాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టడమే పోలీసుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. బీట్ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేసి, స్థానికంగా సమస్యాత్మక ప్రాంతాలు, నేరాలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. నేరాల ఛేదనలో సీసీ కెమెరాలుకీలకపాత్ర పోషిస్తున్నందున పట్టణాలు, ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాలు, నేరాలు జరిగే అవకాశం ఉన్న ప్రదేశాలు, ముఖ్యమైన రహదారుల వద్ద సీసీ కెమెరాల ఏర్పాటు కు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. సైబర్ మోసాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయం, వినియోగంపై నిరంతర నిఘా కొనసాగించాలి. మాదకద్రవ్యాల సరఫరా గొలుసును గుర్తించి, అక్రమ రవాణాకు పాల్పడుతున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. యువత మాదకద్రవ్యాలకు బానిస కాకుండా పాఠశాలలు, కళాశాలలు, గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. అక్రమరవాణా, ఇసుక అక్రమమైనింగ్, పీడీఎస్ బియ్యం, ఇతర నిత్యావసర వస్తువుల అక్రమ తరలింపులు జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలి అన్నారు. ప్రజలు పోలీస్ స్టేషన్‌కు వచ్చినప్పుడు వారి సమస్యలను సానుకూలంగా విని, చట్టపరమైన పరిధిలో సత్వర పరిష్కారం చూపాలి. బాధితుల ఫిర్యాదులపై నిరక్ష్యం లేకుండా స్పందించాలని, ప్రజలకు న్యాయం అందించే విషయంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. జిల్లాలో శాంతిభద్రతలపరిరక్షణతో పాటునేర నియంత్రణ, నేరాల ఛేదన, కేసుల దర్యాప్తు, కోర్టు కేసుల్లో శిక్షలశాతం పెంపు వంటి అంశాలపై అధికారులు నిరంతరం దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ రమేష్, డీఎస్పీలు, మల్లా రెడ్డి, శివరాం రెడ్డి, శ్రీనివాస్ రావు, లక్ష్మి నారాయణ, సీఐలు, ఎస్ఐలు, సంబంధిత పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

హైదరాబాదు రోడ్డు రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం పరిశీలన

– నల్గొండ మాజీ శాసనసభ్యులు భూపాల్‌రెడ్డి

నల్గొండ టౌన్, నవంబర్ 14, ప్రభాతవార్త:



నల్లగొండ రైల్వే లైన్ డబ్లింగ్ జరుగుతున్నందున గతంలో శాసనసభ్యునిగా హైదరాబాదు రోడ్డు ఆరు వరసలగా రహదారిగా మార్చుతున్న సందర్భంగా అప్పుడే రైల్వే అండర్ బ్రిడ్జ్ పనులు జరుగుతున్నప్పుడు సింగిల్వెంట్ అండర్ బ్రిడ్జి ఏర్పాటు చేశారు. దానికి తాను తీవ్ర ఆక్షేపణ తెలియజేసి ఈ దారి ట్రాఫిక్ తో కూడుకున్నదని సింగిల్ వెంట్ వల్ల ప్రమాదాలు జరగే అవకాశం ఉన్నదని తరచూ ట్రాఫిక్ జామ్ అయ్యే పరిస్థితి ఉంటాయని అధికారులకు తెలిపి తాను పనులు నిలిపివేసినట్లు తెలియజేశారు. అప్పుడు రైల్వే శాఖలు చెందిన ఉన్నతాధికారులు వచ్చి సమస్యను గుర్తించారని తాము పొరపాటు చేశామని, గ్రహించి డబుల్ వెంట్ కు అనుమతి ఇచ్చారని కానీ అందుకు అవసరమగు నిధులు లేవని తెలియచేయడంతో తాను మాజీ మంత్రి జగదీష్ రెడ్డి సహకారంతో అప్పటి రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డితో మాట్లాడి రూ. 3.5 కోట్ల రూపాయలు వెంటనే మంజూరు చేయించామని దానితో డబుల్ వెంట్ కు అవసరమగు బాక్స్ లను తయారు చేశారని కానీ ఇప్పటివరకు అవి బిగించకపోవడంతో రోడ్డు ఇరుకుగా మారి వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వ నుండి మూడున్నర కోట్ల రూపాయలు నిధులు వెచ్చించి డబుల్ వెంట్ కొరకు తయారు చేసిన బాక్సులు నిరుపయోగంగా నాలుగు సంవత్సరాల నుంచి పడి ఉన్నాయని అన్నారు. ప్రస్తుతం డబ్లింగ్ పనులు జరుగుతున్నందున ఇప్పుడు కూడా యధావిధిగా సింగల్ వెంట్ రహదారి వేసే అవకాశం ఉందని తెలియడంతో స్థానికంగా ఉన్న రైల్వే ఇంజనీరింగ్ అధికారులను అండర్ రైల్వే బ్రిడ్జి వద్ద కలిసి సమస్యను వారి దృష్టికి తీసుకువచ్చి వెంటనే డబుల్ వెంట్ రహదారిగా మార్చాలని డిమాండ్ చేశారు. లేకుంటే తాము ప్రజ్ఞాదోళన చేస్తామని హెచ్చరించారు. ఇందుకు రైల్వే అధికారులు ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకపోతామని తెలియజేశారు. వారి వెంట నగర పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్ రెడ్డి, రేగట్టె మహేందర్‌రెడ్డి ఉన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం - ప్రత్యేక గ్రామసభ కార్యక్రమం

– గుడిపల్లి సర్పంచ్ కున్‌రెడ్డి రాజశేఖర్‌రెడ్డి

పెద్ద అడిశర్లపల్లి, 14 ప్రభాతవార్త:



గుడిపల్లి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఘనంగా బాలల దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా ప్రత్యేక గ్రామసభ కార్యక్రమంలో భాగంగా బాలలసభను ఎంతో ఉత్సాహంగా, ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి చిన్నారి చదువుకునేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని, పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం గ్రామ పంచాయతీ తరఫున ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, పాఠశాలల్లో అవసరమైన మౌలిక సదుపాయాల అంశాలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి గుడిపల్లి మాట్లాడుతూ బాలల హక్కులు, నాణ్యమైన విద్య ప్రాముఖ్యత, పిల్లల సర్వతోముఖాభివృద్ధిపై వివరించారు. గ్రామ స్థాయిలోనే బాలల సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు ఇలాంటి బాలల సభలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. పాఠశాల విద్యార్థులు తమ అభిప్రాయాలను, పాఠశాలల్లో కావాల్సిన మౌలిక సదుపాయాలు, ఎదుర్కొంటున్న సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజయ్ రెడ్డి, ఉప సర్పంచ్, పాలకవర్గ వార్డు సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, విద్యార్థులు, గ్రామ ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

నల్లగొండ



అయ్యప్ప స్వామి మాల ధరించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

చండూరు, నవంబర్14, ప్రభాతవార్త:



మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అయ్యప్పస్వామి దీక్ష చేపట్టారు. శనివారం ఉదయం చండూరు మున్సిపాలిటీ పరిధిలో గల అయ్యప్ప స్వామి దేవాలయానికి చేరుకున్న ఆయన స్వామివారి సన్నిధిలో భక్తిశ్రద్ధలతో అయ్యప్ప మాలధారణ చేశారు. ఈ సందర్భంగా ఆయన అయ్యప్పస్వామి దీక్షను స్వీకరించి కన్నెస్వామిగా మారారు. స్వామివారి ఆశీస్సులు పొందుతూ ఆధ్యాత్మిక మార్గంలో దీక్షా నియమాలను పాటించేందుకు సంకల్పించారు. ఎమ్మెల్యే అయ్యప్పమాలధారణ చేయగా, స్వాములతో ఆలయ పరిసరాల్లో భక్తి వాతావరణం నెలకొంది. అయ్యప్ప స్వామి శరణుఘోషతో ఆలయప్రాంగణం మార్మోగింది. ఈ కార్యక్రమంలో మున్సి పల్‌చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, గురుస్వాములు కట్ట అంజయ్య, బొమ్మరబోయిన వెంకటేశం, ఐతరాజు. మల్లేష్, గురుస్వాములు కన్నె స్వాములు, ఆలయ నిర్వాహకులు, అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా నెహ్రూ జయంతి

– బాలల దినోత్సవ వేడుకలు

కేతేపల్లి, ప్రభాతవార్త. నవంబర్ 14:



కేతేపల్లి మండలంలోని చెరుకుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం భారతతొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. విద్యార్థుల పట్ల నెహ్రూకు ఎంతో ప్రేమాభిమానాలు ఉండేవని, బాలల సంక్షేమం, విద్యాభివృద్ధికి ఆయన విశేష ప్రాధాన్యత ఇచ్చారని వివరించారు. బాలల హక్కులు, విద్య ప్రాముఖ్యత, నెహ్రూ ఆశయాలను విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసేందుకు వివిధ సాంస్కృతిక, వినోద కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రేపు అఖిలపక్ష సమావేశం

మిర్యాలగూడ ,నవంబర్ 14, ప్రభాతవార్త:

మిర్యాలగూడను జిల్లాగా చేయాలని కోరుతూ జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 11 గంటలకు మిర్యాలగూడలోని ఎన్ఎస్పీ గెస్ట్ హౌస్ లో సమావేశం ఏర్పాటు చేసినట్లు జిల్లా సాధన సమితి నాయకులు తెలిపారు. సమావేశానికి అన్ని రాజకీయ పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు ప్రజాసంఘాల నాయకులు అనుబంధ సంఘాలు విద్యార్థి యువజన మహిళాసంఘాల నాయకులు మేధావులు హాజరై జిల్లా ఏర్పాటుకు అవసరమైన సలహాలు సూచనలు ఇవ్వాలని ఉద్యమకార్యాచరణలో భాగస్వాములు కావాలని కోరారు.

విద్యార్థులలో కసి రగిలినప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు

వందేమాతరం రవీంద్ర

మోత్కూర్ నవంబర్ 14 ప్రభాతవార్త

తల్లిదండ్రుల కష్టాలను చూసి విద్యార్థులలో కసి రగిలినప్పుడే విజయ సంకల్ప దిక్కు ప్రయాణిస్తారని వందేమాతరం ఫౌండేషన్ రవీంద్ర అన్నారు. శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విజయ సంకల్ప దీక్ష కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వందేమాతరం ఫౌండేషన్ రవీంద్ర మాట్లాడుతూ విద్యార్థుల వ్యక్తిత్వ నిర్మాణంలో తల్లిదండ్రుల పాత్ర చాలా కీలకమని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు కలిసి వారి భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు. విద్యార్థులు పేదరికంలో పుట్టడం తప్పు కాదని కానీ పేదరికంలో చావకుండా బాగా చదువుకొని ఉన్నత శిఖరాన్ని అధిరోహించాలని కోరారు. ఒక విద్యార్థికి రాష్ట్ర ప్రభుత్వం ఒక లక్షా 50 వేల రూపాయలు ఖర్చు చేస్తుందని ఉచిత భోజనం ఉచిత పుస్తకాలు విశాలమైన పాఠశాలలు ఎన్నో సౌకర్యాలు కల్పించి వాటిని మనం ఉపయోగించుకోవాలి కానీ ప్రభుత్వ పాఠశాలలో చదివితే మన గౌరవం తగ్గుతుంది అనే భావన తొలగించుకోవాలని ఆయన కోరారు. చరిత్రలో మనం భాగమైనప్పుడే జీవితం సార్థకమవుతుందని తల్లిదండ్రులే పిల్లలకు మరి ఉపాధ్యాయులు దిశా నిర్దేశం చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలు సమాజానికి ఉత్తమ పౌరులను అందిస్తాయని ప్రభుత్వ పాఠశాలల్లో అత్యుత్తమ ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు విద్యాబోధన చేస్తారని వారి జ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని కోరారు. విద్యార్థులు పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని



విజయమే లక్ష్యంగా పట్టుదలతో సంకల్పాన్ని నిజం చేసుకోవాలని సూచించారు. విజయం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దేవినేని అరవిందరాయుడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న వార్డు కౌన్సిలర్ ప్రమీల ఏఏపిసి చైర్మన్ దబ్బేటి శైలజ గౌడ్ విద్యార్థుల సంఘం ప్రతినిధి గుజ్జ సోమ నరసయ్య విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రతినిధి వారాల యాదగిరి ఉపాధ్యాయులు అంజయ్య రాంప్రసాద్ శ్రీనివాస్ వెంకటయ్య లలిత కుమారి రవీందర్ రెడ్డి కవిత ప్రవీణ్ ఏ వెంకటాచారి స్వప్న రవికుమార్ ఆర్ వెంకటాచారి లింగయ్య ఉప్పలయ్య జయశ్రీ విమలమ్మ వెంకటరమణ వెంకటేశ్వర్లు అశోక్ తో పాటు సుమారు 75 మందికి పైగా తల్లిదండ్రులు పాల్గొన్నారు. రవీంద్ర గారి స్ఫూర్తిదాయకమైన సందేశం విద్యార్థులు తల్లిదండ్రులను ఎంతగానో ఆకట్టుకుంది.బాలల దినోత్సవ సందర్భంగా నిర్వహించిన పద్య పఠన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

వేతనాలు పెంచాలని ప్రభుత్వ ఆసుపత్రి కార్మికుల ధర్నా

భువనగిరి రూరల్ నవంబర్ 14 ప్రభాతవార్త



పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా భువనగిరి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ గార్డు కార్మికులకు కనీస వేతనం ఇరవై ఆరు వేలు ఇవ్వాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం కార్మికులకు వేతనాలు పెంచాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో భువనగిరి జిల్లా ఆసుపత్రి ఎదుట నిర్వహించిన నిరసనలో భాగంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రుల్లో పారిశుధ్య నిర్వహణ, రోగుల సంరక్షణ, భద్రత వంటి కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు చాలీ చాలని వేతనాలతో కుటుంబాలను పోషించుకోలేక కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మికుల వేతనాలు ప్రతినెల 26 వేలకు పెంచడంతో పాటు పాత టెండర్లను రద్దు చేసి కొత్త టెండర్లు నిర్వహించాలని, ప్రతి నెలా ఒకటో తేదీన వేతనాలు చెల్లించడంతోపాటు పిఎఫ్, ఈఎస్ఐ, సౌకర్యాలు అమలు చేయాలని, కార్మికులకు బోనస్, పండుగ సెలవులు, జాతీయ సెలవులు, యూనిఫాంలు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి శానిటేషన్, సెక్యూరిటీ గార్డు కార్మికులు లక్ష్మ్మ, పుష్ప, కృష్ణ, నరసింహా, వాణి, ఇస్తారమ్మ, లావణ్య, సోమ నరసయ్య, సులోచన, సుగుణ, కృష్ణవేణి, భారతమ్మ, విజయలక్ష్మ్మి, లలిత, ఉమారాణి, మహేందర్, హేమలత, నాగరాణి, పద్మ, సురేఖ తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కులుపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

భువనగిరి రూరల్ నవంబర్ 14 ప్రభాతవార్త



బాలల హక్కులు, బాల్య వివాహాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అండాలు తెలిపారు.శనివారం బాలల దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో రాయిగిరిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా న్యాయ సహాయ న్యాయవాదులు ఎన్ రాజశేఖర్, సిహెచ్ సరిత విద్యార్థిని విద్యార్థులకు బాలల హక్కులు,బాల్య వివాహాల నిషేధం,సైబర్ నేరాలు,పోక్సో చట్టాలపై అవగాహన కల్పించారు.న్యాయ సహాయం కోసం 15100 టోల్ ఫ్రీ నెంబర్ అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ అనిత,ఉపాధ్యాయులు, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

పుస్తక పఠనం మానవ విజ్ఞానాన్ని పెంచుతుంది

మోత్కూర్ నవంబర్ 14 ప్రభాతవార్త

పుస్తక పఠనం మానవ విజ్ఞానాన్ని పెంచుతుందని మోత్కూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న గుప్తా అన్నారు. మోత్కూరు మున్సిపల్ పరిధిలో రచయిత గంజి రాములు నేత రచించిన 'మౌనశబ్దం' పుస్తకాన్ని మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న గుప్తా శనివారం ఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ పుస్తక పఠనం మనిషి ఆలోచనా విధానాన్ని మెరుగుపరచడంతో పాటు విజ్ఞానాన్ని, సామాజిక అవగాహనను పెంపొందిస్తుందని అన్నారు. రచయితలు తమ రచనల ద్వారా సమాజంలోని భావాలను, అనుభవాలను, వాస్తవాలను అక్షర రూపంలో ప్రజలకు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు.రచయిత గంజి రాములు నేత సాహిత్య రంగంలో మరిన్ని మంచి రచనలు చేసి పాఠకుల ఆదరణ పొందాలని ఆకాంక్షించారు. సాహిత్యం సమాజ మార్పునకు దోహదపడే గొప్ప సాధనమని, పుస్తకాలను చదివే అలవాటును ప్రతి ఒక్కరూ పెంపొందించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రచయిత గంజి రాములు నేత,పోచం కన్నయ్య , బొల్లేపల్లి శ్రావణ్ కుమార్, శ్రీధర్,జంపాలా యోగానందం, ఉదయ్ కిరణ్, రాకేష్ చారి, తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్తుల సహకారం.. ఉపాధ్యాయుల అంకితభావం.

గుండాల, నవంబర్ 14 ప్రభాతవార్త:

ఒకప్పుడు అరకొర విద్యార్థులతో కళతప్పిన పాఠశాల.. నేడు చిన్నారుల కేరింతలు, ఆటపాటలతో సందడిగా మారింది. ఉపాధ్యాయుల అంకితభావం, గ్రామస్తుల సంపూర్ణ సహకారం తోడవడంతో అంబాల ప్రాథమికోన్నత పాఠశాల రూపురేఖలే మారిపోయాయి. విద్యార్థుల సంఖ్యను గణనీయంగా పెంచడమే కాకుండా, పాఠశాలను ఆదర్శంగా తీర్చిదిద్దిన ప్రధానోపాధ్యాయుడు లింగయ్య, ఉపాధ్యాయ బృందం కృషికి గ్రామస్థుల నుంచి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. బాలల దినోత్సవ వేడుకలు ఈ పాఠశాల ప్రగతికి, చిన్నారుల ప్రతిభకు వేదికగా నిలిచాయి.గుండాల మండలం అంబాల ప్రాథమికోన్నత పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు విద్యార్థుల ప్రతిభను అభినందించడంతో పాటు పాఠశాల అభివృద్ధికి ప్రధానోపాధ్యాయుడు లింగయ్య, ఉపాధ్యాయ బృందం చేస్తున్న కృషిని ప్రత్యేకంగా ప్రశంసించారు. గ్రామస్తుల సహకారంతో పాఠశాలను సుందరంగా తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు.వేడుకల్లో భాగంగా విద్యార్థులు నిర్వహించిన ఉపన్యాసాలు, నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా మాతృమూర్తి గొప్పతనాన్ని చాటిచెప్పే భావోద్వేగ గీతాలు సభికులను కదిలించాయి. చిన్నారుల ఉత్సాహభరిత ప్రదర్శనలకు గ్రామస్తుల నుంచి విశేష స్పందన లభించింది. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అతిథులు పేర్కొన్నారు.పాఠశాల అభివృద్ధికి వివిధ రూపాల్లో సహకరించిన దాతలను ఈ సందర్భంగా ఆత్మీయంగా సత్కరించారు. విద్యాభివృద్ధికి గ్రామస్తులు, దాతలు అందిస్తున్న తోడ్పాటు అభినందనీయమని వలువురు కొనియాడారు.కార్యక్రమంలో సర్పంచ్ జక్కుల రానమ్మ యాదయ్య, ఉపసర్పంచ్ బీసు ప్రశాంత్, ఎస్ఎంసీ చైర్మన్ మానస, నాయకులు సత్తయ్య, సాయి, మబ్బు అబ్బాస్ ఫౌండేషన్ చైర్మన్ మబ్బు మహేష్ తదితరులు పాల్గొన్నారు.



గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



భూదాన్ పోచంపల్లి,నవంబర్14, ప్రభాత వార్త:

మున్సిపల్ కేంద్రంలోని సీతావాని గూడెం చెందిన తంతరపల్లి బాలరాజు ఇటీవల కాలంలో అనారోగ్య సమస్యలతో మరణించగా వారి కుటుంబానికి పోచంపల్లి గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో గునిగంటి మల్లేష్ గౌడ్, కొయ్యడ నరసింహ గౌడ్, బండి యాదగిరి గౌడ్, తంతరపల్లి వెంకటేష్ గౌడ్, మక్తాల పోచయ్య గౌడ్, కట్కూరి పాండురంగ గౌడ్, ముప్పిడి శ్రీనివాస్ గౌడ్, బండి మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులని మోసం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

భూదాన్ పోచంపల్లి,నవంబర్14, ప్రభాత వార్త:



భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు శనివారం నేతాజీ చౌరస్తా వద్ద యువమోర్చా ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహన కార్యక్రమం మండల యువమోర్చా మరియు టౌన్ అధ్యక్షులు చంద్రహాస్ యాదవ్,బేతి నిఖిల్ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దహన కార్యక్రమం చేయడం జరిగింది, ఇట్టి కార్యక్రమానికి బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు బద్దం వెంకటరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ పాల్గొని వారు మాట్లాడుతూ గతంలో రాహుల్ గాంధీ కామారెడ్డి డిక్లరేషన్ లో తెలంగాణ నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, విద్యార్థులకు స్కాలర్షిప్లు ఇస్తామని హామీ ఇవ్వగా మూడు సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా రాహుల్ గాంధీ మళ్ళీ ఏ ముఖం పెట్టుకొని తెలంగాణకు వచ్చావని రాహుల్ గాంధీ గో బ్యాక్ అంటూ నినాదాలు ఇవ్వడం జరిగింది,అదేవిధంగా రాబోయే రోజుల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే తెలంగాణలో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రజా ప్రతినిధుల ఇండ్ల ముట్టడి చేస్తామని హెచ్చరించారు, రాబోయే రోజుల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే అడుగడుగునా అడ్డుకుంటామని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో పల్లె కాడి బసవయ్య, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు చెరుకు రాము గౌడ్,మధుసూదన్ రెడ్డి ,సీత మణికంఠ, కొత్త నవీన్ గౌడ్ ,సిద్ధగోని భాను గౌడ్, బండారి లక్ష్మ్మణ్ ,దామోదర్ రెడ్డి ,వినయ్ చారి, గోదాసు లింగస్వామి,ప్రభాకర్,కీర్తిక్ గౌడ్ లింగస్వామి,శివకుమార్,త్రిసూల్ మల్లారెడ్డి,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

భూదాన్ పోచంపల్లి,నవంబర్14, ప్రభాత వార్త:

మున్సిపల్ కేంద్రంలోని నేతాజీ చౌరస్తా వద్ద శనివారం రోజున కిడ్జీ ఎలిమెంటరీ స్కూల్ ఆధ్వర్యంలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించగా అనంతరం ప్రిన్సిపాల్ పారేపల్లి విశ్వనాథ్ మాట్లాడుతూ చాచా నెహ్రూ దేశానికి వెన్నుముక్కగా నిలిచారని వారి యొక్క గొప్పతనాన్ని పిల్లలకు వివరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మాధవి రెడ్డి, దుర్గ, గాయత్రి, స్వప్న, భవాని తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ వెలికి తీసేందుకు ఈ క్రీడలు ఎంతో దోహదపడతాయి

– ఎమ్మెల్యే బిఎల్ఆర్

– బాలికల గురుకుల పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

మిర్యాలగూడ, నవంబర్ 14, ప్రభాతవార్త :





విద్యార్థినిలు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్‌లోని మహాత్మా జ్యోతిరావు ఫూలే బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి గేమ్స్ స్పోర్ట్స్ మీట్‌లో ఎమ్మెల్యే బిఎల్ఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థినులతో కలిసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులకు చాక్లెట్లు,స్వీట్లు పంపిణీ చేసి బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం స్పోర్ట్స్ మీట్‌లో భాగంగా విద్యార్థినులతో కలిసి వివిధ ఆటల్లో పాల్గొని వారిలో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ,ఆత్మవిశ్వాసం, జట్టుగా పనిచేసే స్ఫూర్తిని పెంపొంది స్తాయని తెలిపారు. విద్యార్థినులు తమలోని ప్రతిభను వెలికితీసి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు జిల్లా కాంగ్రెస్ నాయకులు గుడిపాటి నవీన్ కుమార్,పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ అనుకరుణ,ఉపాధ్యాయ బృందం నాగలక్ష్మి,పోలిశెట్టి సరిత, కాంగ్రెస్ నాయకులు,ప్రజాప్రతినిధులు,పాఠశాల సిబ్బంది,విద్యార్థినులు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

మాడుగులపల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త:



మండలంలోని కన్నెకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో,ప్రధానోపాధ్యాయులు కార్లోస్ ఆధ్వర్యంలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలను నిర్వహించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారత దేశ మొదటి ప్రధాని చాచ నెహ్రూ జన్మదినం ను పురస్కరించు కొని, చేపట్టిన కార్యక్రమం లో మండల విద్యాధికారినీసీ ఎచ్ వెంకటమ్మ ముఖ్య అతిధి గా హాజరై, పాఠశాలలో ఏర్పాటు చేసిన బాలల దినోత్సవ వేడుకలలో నెహ్రూ చిత్ర పటానికి పూలమాలవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, బాలలకు విద్యా, వైద్యం, ప్రభుత్వం అందించే హక్కు అని, సురక్షితమైన బాల్యంలో, ఎలాంటి వత్తిడి లేకుండా, ఆడుతూ, పాడుతూ, స్వేచ్ఛాయుతమైన వాతావరణం కల్పించి వారికి నాన్యమైన విద్యను అందించడం మన, ప్రభుత్వలా బాధ్యత అని అన్నారు.సర్పంచ్ సర్నాల నాగరాజు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అని,వారిని సక్రమ మార్గంలో తీర్చి దిద్దే విషయంలో ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని అన్నారు.విద్యార్థిని విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులను అందచేశారు. కార్యక్రమంలో, యూటీఎఫ్ నాయకులు శ్యామ్,అందె సైదయ్య,పిఆర్టీయూ నాయకులు సయ్యద్ రావుఫ్,పాఠశాల ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు, పిడి యుగంధర్‌రెడ్డి, గ్రామస్తులు,పాఠశాల, విద్యార్థిని విద్యార్థులు తదితరులున్నారు.

జవహర్‌లాల్ నెహ్రూ కు ఘన నివాళి

– ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ నవంబర్ 14 ప్రభాతవార్త:



మిర్యాలగూడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భారతదేశ తొలి ప్రధానమంత్రి, భారతరత్న పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని సందర్భంగా బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) కాంగ్రెస్ నాయకులు,ప్రజాప్రతినిధులతో కలిసి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ,చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, జిల్లా కాంగ్రెస్ నాయకులు దేశి రెడ్డి శేఖర్ రెడ్డి, గుడిపాటి నవీన్ కుమార్ మిర్యాలగూడ వన్ టౌన్, టూ టౌన్ అధ్యక్షులు కోడిరెక్క ఇంద్ర కుమార్,ఎండి హామీదుద్దీన్(మోయిజ్) ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా మిర్యాలగూడ మండలం చిల్లాపురం గ్రామంలో ఘనంగా జవహర్లాల్ నెహ్రూ జయంతిని నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటానికి సర్పంచ్ మచ్చ మధు పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి జెస్సి కా, విద్యా కమిటీ చైర్మన్ మోనిక,పాలకవర్గ సభ్యులు కామ ప్రధాన ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రైతులని ఇబ్బంది పెడితే సహించేది లేదు

మిర్యాలగూడ, నవంబర్ 14 ప్రభాతవార్త:



ధాన్యం అమ్మేందుకు మిల్లుల వద్దకు వచ్చే రైతులను మిల్లు సిబ్బంది ఇబ్బంది పెడితే సహించేది లేదని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు అన్నారు.శనివారం మిల్లు పాయింట్ల వద్దకు ధాన్యం తెచ్చిన రైతులతో కలిసి మాట్లాడారు. ధాన్యం శాంపిల్ చూసే క్రమంలో గుమస్తాలు రైతులని అగౌరపరిచే విధంగా మాట్లాడుతున్నట్లు ఆరోపించారు. జెఎస్ఆర్ ధాన్యం దిగుబడిలో దొడ్డు, సన్న రకం తేడాలు చూపుతూ రూ. 3100 కంటే తక్కువ ధర ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఒకే ధాన్యానికి రెండు ధరలు వేస్తున్న సిబ్బంది రైతుల పట్ల మానవతా దృక్పథం కలిగి వ్యవహరించాలని కోరారు. ఒకే రకం ధాన్యానికి ఒకే ధర కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో చింతమల్ల రాములు, వినయ్,రఘు,నరేంద్ర,పుల్లయ్యరమేష్,ఈదయ్య రామకృష్ణ పాల్గొన్నారు.

నిందితులను అరెస్ట్ చేయాలని ధర్నా

మిర్యాలగూడ, నవంబర్ 14 ప్రభాతవార్త:



టపాసులు పెల్చొద్దు అన్నందుకు ఇంటిపైకి వచ్చి దాడి చేసిన నిందితుల ను అరెస్ట్ చేయాలని దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. దైద శ్రీకాంత్ అనే వ్యక్తి పై దాడి చేసిన షరాబు జగదీష్ అతని అనుచరులను తక్షణమే అరెస్టు చేసి రిమాండ్ కు తరలించాలని కోరుతూ శనివారం రైతు బజార్ అంబేద్కర్ విగ్రహం వద్ద రాస్తారోకో చేసి ఆందోళన వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో దళిత బీసీ సంఘాల నాయకులు వసుకుల మట్టయ్య, పెద్ది శ్రీనివాస్ గౌడ్,ముండ్ల గిరి కాంతయ్య, మొండి కత్తి లింగయ్య, కుందారపు రమేష్, దైద వెంకటేష్, పుట్టల దినేష్, షేక్ గాలిబ్, తరి ఎల్లయ్య, సయ్యద్ ఫరూక్, మచ్చ ఏడుకొండలు, మడుపు శ్రీనివాస్, వి.జానయ్య, వరంగి శ్యాం,సందాల శంభయ్య,కోట చంద్రబాబు, ఉబ్బపల్లి రాజ్ కుమార్, పోతుగంటి కాశి, అజ్జు తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ
వార్త

నేటి బాలలే రేపటి పౌరులు

మాడుగులపల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త :



మండలంలోని కుక్కడం, పిఎం శ్రీ ప్రాథమికొన్నత పాఠశాలలో, నవంబర్ 14న, పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు జుబేదా ఆధ్వర్యంలో, ఘనంగా బాలల దినోత్సవం వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నేటి బాలలే రేపటి పౌరులు అని,వారి భావి తరానికి చక్కటి మార్గ మార్గ నిర్దేషకులుగా తీర్చి దిద్దే బాధ్యత మనదరిపై ఉందని, విద్యార్థులకు ఎలాంటి ఒత్తిడి లేని విద్యను, స్వేచ్ఛాయుత వాతావరణం లో అందించడం, పాఠశాలలో ఆట, పాటలతో, సాంస్కృతిక కార్యక్రమాల తో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలను, నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ,ఉపాధ్యా యులు,నిర్మల, రేణుక, సైమన్, పంచాయతీ సెక్రటరీ రాంరెడ్డి, విద్యార్థిని, విద్యార్థులు తదితరులున్నారు.

వ్యవసాయ ప్రదర్శనను సందర్శించిన ప్రజాప్రతినిధులు, నాయకులు

నార్కట్‌పల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త:



నల్గొండలో నిర్వహించిన వ్యవసాయ ప్రదర్శన కార్యక్రమంలో తెలంగాణ తేనెటీగల పరిశ్రమ అధ్యక్షుడు ఇంద్రారెడ్డి, నకిరేకల్ నియోజకవర్గ యువ నాయకుడు కొరివి శివరాం, చెరువుగట్టు దేవస్థానం డైరెక్టర్ గదగుట్టి యాదగిరి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వ్యవసాయ రంగంలో వస్తున్న నూతన సాంకేతిక పరిజ్ఞానం, ఆధునిక సాగు పద్ధతులు, తేనెటీగల పెంపకం ద్వారా రైతులకు కలిగే ప్రయోజనాలను పరిశీలించారు. తేనెటీగల పెంపకం వ్యవసాయానికి అనుబంధంగా ఉపాధి, అదనపు ఆదాయం కల్పించడంతో పాటు పంటల పరాగసంపర్కానికి ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు.రైతులు ఇలాంటి ప్రదర్శనలను,సందర్శించి ఆధునిక పద్ధతులపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడబోయిన ఆంజనేయులు,విజయ్,నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రేపు అఖిలపక్ష సమావేశం

మిర్యాలగూడ నవంబర్ 14, ప్రభాతవార్త :

మిర్యాలగూడను జిల్లాగా చేయాలని కోరుతూ జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 11 గంటలకు మిర్యాలగూడలోని ఎన్ఎస్పీ గెస్ట్ హౌస్ లో సమావేశం ఏర్పాటు చేసినట్లు జిల్లా సాధన సమితి నాయకులు తెలిపారు.సమావేశానికి అన్ని రాజకీయ పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు ప్రజాసంఘాల నాయకులు అనుబంధ సంఘాలు విద్యార్థి యువజన మహిళ సంఘాల నాయకులు మేధావులు హాజరై జిల్లా ఏర్పాటుకు అవసరమైన సలహాలు సూచనలు ఇవ్వాలని ఉద్యమ కార్యాచరణలో భాగస్వాములు కావాలని కోరారు.

సిపిఐ పార్టీకి పూర్వ వైభవం

రాష్ట్ర కమిటీ సభ్యుడు ధనుంజయ నాయుడు

నేరేడుచర్ల నవంబర్ 14 ప్రభాతవార్త

సిపిఐ పార్టీకి పూర్వ వైభవం వస్తుందని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూళిపాల ధాన్య నాయుడు అన్నారు, ఆయన శనివారం సిపిఐ ప్రజా సంఘాల సభ్యత్వాన్ని ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ ఒక శాసన సభ్యుడు ఒక శాసనమండలి సభ్యులతో పాటు ఒక మేయర్ పదవి కూడా సిపిఐ కైవసం చేసుకున్నదని సింగరేణి ఎన్నికలతో పాటు ఇటీవల జరిగిన ఆర్టీసీ ఎన్నికల్లో కూడా ఏఐటీయూసీ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల పైన ఘనవిజ్ఞయ సాధించిందని అలాగే ప్రెస్ అకాడమీ చైర్మన్ గా కే శ్రీనివాసరెడ్డిని రెండుసార్లు రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేయడం స్వాగతిస్తున్నా మని భవిష్యత్తులో మరింత ఎక్కువ సంఖ్యలో ప్రజా ప్రతి నిధులుగా సిపిఐ అభ్యర్థులను ప్రజలు ఆదరించాలని ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కూడా గౌరవప్రదమైన స్థానాలు సంపాదించామని అన్నారు.ముఖ్యంగా ఎవరితో పొత్తు పెట్టుకోకుండా కొత్తగూడెం మేయరు గెలవడం సిపిఐ చరిత్రలో ఒక కీలకమైన మైలురాయి లాంటిదని నిరంతరం ప్రజల మధ్య ఉండి ప్రజల కొరకు ప్రజా సమస్యలపై మడమ తిప్పని పోరాటాలు నిర్వహించడం వల్లనే ఇవి సాధ్యమయ్యాయని మారుతున్న కాలంతో పాటు ఎప్పటికప్పుడు సమీక్ష చేసుకొని భవిష్యత్తు కార్యక్రమాలను రూపొందించుకొని ఉద్యమాలు నిర్వహిస్తామని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతో



పొత్తు ఉన్నప్పటికీ ప్రజా సమస్యల పరిష్కారం కోసం మిత్రపక్ష అని కూడా చూడబోమని మేము ఎప్పుడూ కూడా ప్రజల పక్షమే అని ఆయన స్పష్టం చేశారు. పార్టీకి ప్రజాసంఘాలు చెట్టుకు కొమ్మలు లాంటివని అందువల్ల అన్ని గ్రామాలలో ప్రజాసంఘాల నిర్మాణం కొరకు కార్యకర్తలు శ్రమించాలని అసంఘటిత రంగ కార్మికులను సభ్యులుగా చేర్చుకొని గ్రామీణ ప్రాంతాల్లో పార్టీని పటిష్టం చేయనున్నామని, మేధావులు, విద్యావంతులు పార్టీ నిర్మాణానికి తగు సూచనలు సలహాలు ఇవ్వాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి బీసీ హక్కుల సాధన సమితి జిల్లా గౌరవాధ్యక్షుడు చిలకరాజు శ్రీను ఏఐటీయూసీ ప్రాంతీయ సహాయ కార్యదర్శి ముత్యాల భాస్కర్ సిపిఐ నాయకులు బెల్లంకొండ గోవిందు గౌడ్ , ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడు పరికె భరత్ పాల్గొన్నారు

బాలలకు విద్య, వైద్యం, పోషక ఆహారములకు ప్రాధాన్యత ఇవ్వాలి

మేళ్ళచెర్వు నవంబర్ 14ప్రభాతవార్త



మండలం లోని రేవూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం భారత మాజీ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జయంతి కార్య క్రమాలలో భాగంగా బాలల దినోత్సవం, బాల సభ నిర్వహించారు. ఈ సభలో మండల విద్యాధికారి షేక్ ఫాతిమా బేగం, సర్పంచ్ జువ్వెనబోయిన గురవయ్య యాదవ్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో బాల బాలికలకు విద్యకు, వైద్యమునకు, పోషక ఆహారములకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలని, బాల్య వివాహములను అరికట్టాలని, గ్రామాలలోగల బాల బాలికలు ప్రతి ఒక్కరు శ్రద్ధగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకోవాలని కోరారు. జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళులు అర్పించారు. మండల కేంద్రమైన మేళ్ళచెర్వులో, మండలంలోని అన్ని గ్రామాలలో గల గ్రామ పంచా యతీలలో బాల సభలను నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాలలో సర్పంచ్లు పద్మావతి శ్రీనివాసరెడ్డి, రామిరెడ్డి, వీరారెడ్డి, కనకయ్య, భవానీ సత్యనారాయణ, అరుణ రమేష్, మంజుల సుధాకర్, శ్రీనివాసనాయక్, సైదా, త్రివేణి గోపిరెడ్డి, గోపి కృష్ణ, నాగమణి రవి, గురవయ్య యాదవ్, నాగుల్మీరా, సురేష్, స్వామి, సైదమ్మ రాములు, గ్రామ కార్యదర్శులు అబ్దుల్ ఫరీద్, మోసిన్, వీరబాబు, అక్షయ తేజ, గోపి, సిసింద్రికుమారి, రామకృష్ణ, సునిత, పచ్చిపాల వెంకటేశ్వర్లు, రెడ్డిపల్లి వెంకటేశ్వర్లు, దీప్తి, స్వాతి, ఉప సర్పంచ్లు నాగమణి నాగేశ్వరరావు, కరీమ్, సైదమ్మ, కృష్ణారెడ్డి, వెంకటరెడ్డి, సుజాత, భవాని, ఉదయ లక్ష్మీ, సక్రు, లింగయ్య, రమేష్, దుర్గాభవాని, వీరభద్రరావు, బాల లక్ష్మీ తో పాటు వార్డుల సభ్యులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, విద్యార్థులు, తల్లి దండ్రులు, గ్రామ పెద్దలు, , అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, : గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

శ్రీ కార్తీక దామోదరునికి ఘనంగా అర్చనలు, అభిషేకములు

మేళ్ళచెర్వు నవంబర్14 ప్రభాతవార్త



స్థానిక శ్రీ ఇష్టకామేశ్వరి సమేత శ్రీ స్వయంభు శంభులింగేశ్వరస్వామి, శ్రీ గోదా భూనీల సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి, శ్రీదేవి భూదేవీ సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయాలలో శనివారం కార్తీక మాసోత్సవాల కార్యక్రమాలలో భాగంగా కార్తీక దామోదరునికి అర్చనలు, వివిధ ప్రత్యేక అబి .షేకములు, మంగళ హారతులు, కార్తీక దీప ప్రార్థనలు, ఆకాశ దీపోత్సవం, గోమాతకు పూజలు, గుడిసేవలు, దైవనామస్మరణ భజన కార్య క్రమాలు ఘనంగా జరిగాయి. స్థానిక అన్ని దేవాలయాలలో, మండలం లోని అన్ని గ్రామాలలో గల, పరిశ్రమల కాలనీలలో గల దేవాలయాలలో కార్తీకమాసోత్సవములు, కార్తీక అభిషేకములు, అర్చనలు, ఆకాశ దీపోత్సవములు, పలు కార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో నిర్వ హించారు. ఈ కార్యక్రమాలలో కార్యనిర్వహణ అధికారి నాగేళ్ల శంభిరెడ్డి, పెండ్లి లచ్చయ్య, కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ, శివ విష్ణువర్ధన శర్మ, శివ ధనుంజయ శర్మ, భానుకిరణ్ శర్మ, సాయి మహేష్ శర్మ, నరగిరినాథుని నర్సింహాచార్యులు, రంగ భట్టరాచార్యులు, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్చక్రవర్తుల వెంకట ప్రసాదా చార్యులు, చెట్లూరి వాసుదేవా చార్యులు, భట్టర్ శేషా చార్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ప్రశ్నించే వారిని అరెస్టు చేయడం అమానుషం

బిజెపి జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి



నేరేడుచర్ల నవంబర్14 ప్రభాతవార్త కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుపరచలేక ప్రశ్నించే వారిని అక్రమంగా అరెస్టు చేయడం అమా నుషమని జిల్లా బిజెపి అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి శనివారం విమర్శించారు, హుల్ గాంధీ హైదరాబాద్ పర్యటన సందర్భంగా బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావును బీజేపీఎం నాయ కులను ముందస్తుగా అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తోందని, ఆ హామీలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తారనే భయంతోనే ప్రతిపక్ష నాయకులను ముందస్తు అరెస్టుల పేరుతో నిర్బంధించడం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు,రాజకీయ కార్యక్రమాలు నిర్వహించడం, ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించడం ప్రజాస్వామ్యం కల్పించిన హక్కని ప్రజలకు ఇచ్చిన హామీలపై సమాధానం చెప్పాల్సిన ప్రభుత్వం, ప్రశ్నించే గొంతులను అణచివేయాలని చూడటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు,రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికైనా నిరంకుశ వైఖరిని విడనాడి, అక్రమ అరెస్టులను ఆపాలని, అరెస్ట్ చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు

హుజూర్ నగర్ వార్త

బాలల భద్రత, సైబర్ సెక్యూరిటీపై విద్యార్థులకు అవగాహన

హుజూర్ నగర్ (గరిడేపల్లి), నవంబర్ 14 ,ప్రభాతవార్త :



బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ – నారీ సెల్ నేషనల్ కోఆర్డినేటర్, మోటివేషనల్ స్పీకర్ వీరవల్లి శ్రీలత, నారీ సెల్ రీజినల్ డైరెక్టర్ సులువ భవాని తెలంగాణ మైనారిటీస్ రెసి డెన్షియల్ పాఠశాల , జూనియర్ కళాశాల విద్యార్థులకు శనివారం ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థు లకు బాలల భద్రత, సైబర్ సెక్యూరిటీ, వ్యక్తిగత రక్షణ, క్రమశిక్షణ వంటి ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఆన్లైన్లో ఎదురయ్యే ప్రమాదాల నుంచి తమను తాము ఎలా రక్షించుకోవాలో వివరించారు. అలాగే వ్యక్తిగత భద్రతకు ప్రాధాన్యత నిస్తూ, క్రమశిక్షణతో కూడిన జీవనశైలిని అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు.విద్యార్థులు చదువుతో పాటు జీవితానికి అవసరమైన విలువలు, భద్రతా నియమాలు, బాధ్యతాయుతమైన ప్రవర్తనను అలవర్చుకోవాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

చెరువు నీటి కోసం వృద్ధ రైతుల పోరుబాట

80 ఏళ్ల వయసులోనూ చేతికర్రలతో వచ్చి ధర్నా..

శివగంగ లిఫ్ట్ ద్వారా ఎర్రకుంట చెరువు నింపాలి అని డిమాండ్

స్పందించకుంటే హైదరాబాద్‌లో ఆందోళన



చింతలపాలెం (ప్రభాత వార్త) నవంబర్ 14: వయసు సహ కరించకపోయినా.. చేతికర్రలే ఆసరాగా ఉన్నా.. తమ గ్రామ చెరువును నీటితో నింపాలన్న పట్టుదలతో ఎర్రకుంట తండా వృద్ధ రైతులు పోరుబాట పట్టారు. పశువుల దాహం తీర్చేందుకు చెరువులో నీరు నింపాలని డిమాండ్ చేస్తూ శనివారం చింతలపాలెం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. మండలంలోని ఎర్రకుంట తండాలోని చెరువును శివగంగ లిఫ్ట్ ద్వారా నింపేందుకు ప్రత్యేక మార్గాన్ని గుర్తించి పనులు చేపట్టాలని రైతులు కోరారు. గ్రామంలో అధిక సంఖ్యలో పశువులు, గొర్రెలు, మేకలు ఉన్నాయని, చెరువులో నీరు లేకపోవడంతో మూగజీవాలకు తాగునీరు అందించలేని దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. గత 20 రోజులుగా వివిధ రూపాల్లో నిరసనలు తెలియజేస్తున్నా అధికారుల నుంచి స్పందన లేకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో ధర్నాకు దిగినట్లు తెలిపారు. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెంటనే స్పందించి చెరువును నింపేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో తమకు వస్తున్న పింఛన్ డబ్బులనే ఖర్చు చేసుకుని హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగ జేఏసీ కన్వీనర్ ధరావత్ నరసింహ, రైతులు వాంకుడోత్ లవ్వా, వాంకుడు పానియా, వాంకుడు రాంచంద్, వాంకుడు సామ్య, ముఖ్య నాగేశ్వరరావు, భానోత్ నాగరాజు, ముఖ్య నాగ, వాంకుడు టిక్కా, ధరావత్ చంద్రు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఓటములను కప్పిపుచ్చుకునేందుకే భారత్ సమ్మిట

ఆలేరు, నవంబర్ 14, ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ వరుస ఎన్నికల ఓటములను కప్పిపుచ్చుకునేందుకే హైదరాబాద్‌లో భారత్ సమ్మిట్ పేరుతో సమావేశాలు నిర్వహిస్తోందని బీజేపీ జాతీయ నాయకులు నీరటి చంద్రమోహన్ విమర్శించారు. ఆలేరు పట్టణ కేంద్రంలో ఆయన మాట్లాడుతూ. ఈ సమావేశాల ద్వారా రాహుల్ గాంధీని ప్రపంచ దేశాలకు పరిచయం చేయాలనే ప్రయత్నం తప్ప, దేశానికి ఉపయోగపడే అంశాలు ఏమున్నాయని ఆయన ప్రశ్నించారు.శుక్ర, శనివారాల్లో హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న ఈ సమ్మిట్‌కు 90 దేశాలకు ఆహ్వానాలు పంపడం, భారతదేశానికి వ్యతిరేకంగా వ్యవహరించే శక్తులను ఆహ్వానించడం ఏమిటని ఆయన నిలదీశారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ పనితీరును ప్రజలు గమనిస్తున్నారని, వరుస ఓటముల నుంచి కూడా కాంగ్రెస్ నాయకులు పాఠాలు నేర్చుకోవడం లేదని ఎద్దేవా చేశారు.రాహుల్ గాంధీకి అసలు విజన్ ఉందా? ఉంటే ఆ విజన్ ఏమిటో ఈ సమావేశాల ద్వారా ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. దేశంలో అల్లర్లు సృష్టించే విధంగా కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తోందని ప్రజలే విమర్శిస్తున్నారని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తుంటే కాంగ్రెస్ నాయకులు ఆయనపై విమర్శలు చేయడమే పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు.పెట్టుబడిదారులను ఆకర్షించే పేరుతో సమావేశాలు నిర్వహిస్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ఈ అంతర్జాతీయ సమావేశాలను నిర్వహించడం ఎంతవరకు సమంజసమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. ప్రజాధనాన్ని ఇలాంటి రాజకీయ ప్రయోజనాల కోసం ఖర్చు చేయడం సిగ్గుచేటని విమర్శించారు.

రేపు నల్లగొండలో చరిత్రాత్మక రైతు బహిరంగ సభ ను విజయవంతం చేయాలి

ఆలేరు, నవంబర్ 14 ప్రభాతవార్త;



రేపు నవంబర్ 15న నల్లగొండలో లక్ష మంది రైతులతో నిర్వహించనున్న చరిత్రాత్మక రైతు బహిరంగ సభ కు యాదాద్రి భువనగిరి జిల్లా నుండి 10 వేల మంది హాజరుకానున్నారని రాజకీయాలకు అతీతంగా రైతులందరూ పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యం.డి. జహంగీర్ తెలిపారు.శుక్రవారం ఆలేరు మండల కేంద్రంలో సీపీఐ(ఎం) మండల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశంతో కలిసి యం.డి. జహంగీర్ హాజరై మాట్లాడుతూ. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు రైతులకు అనేక హామీలు ఇచ్చిందని, పంటల ఉత్పత్తి వ్యయానికి అదనంగా 50 శాతం కలిపి కనీస మద్దతు ధర కల్పిస్తామని ప్రకటించినప్పటికీ ఆ హామీని అమలు చేయలేదని విమర్శించారు. 2022 నాటికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని చెప్పిన హామీ కూడా నెరవేరలేదన్నారు.దేశంలో వ్యవసాయ రంగం అనేక సంక్షోభాలను ఎదుర్కొంటోందని, పెట్టుబడి ఖర్చులు పెరిగి రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని అన్నారు. పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రైతాంగ సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం సమగ్ర వ్యవసాయ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.1936లో ఆవిర్భవించిన అఖిల భారత రైతు సంఘం దేశవ్యాప్తంగా రైతాంగ సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించిందని, ప్రస్తుతం 27 రాష్ట్రాల్లోని 700 జిల్లాల్లో రైతులను సమీకరిస్తూ రైతాంగ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తోందని తెలిపారు. ఈ నేపథ్యంలో నల్లగొండలో నవంబర్ 15 నుంచి 18 వరకు జరగనున్న 36వ అఖిల భారత రైతు సంఘం మహాసభలు దేశ రైతాంగ ఉద్యమానికి కీలకమైనవని పేర్కొన్నారు.ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ ఇక్బాల్ మండల కార్యదర్శి ధూపటి వెంకటేష్ ,మండల కమిటీ సభ్యులు సూదగాని సత్య రాజయ్య తులసయ్య పిక్క గణేష్, లక్ష్మీనారాయణ శంకరయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

రాజపేట మీ సేవలో ఇష్టారాజ్యం

రాజాపేట నవంబర్ 14 ప్రభాతవార్త;

రాజపేట మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ పక్కన గల మీసేవ లైసెన్స్ కలిగిన వ్యక్తి విధుల్లో ఉండకపోగా, అడ్డగోలు వసూళ్లు చేస్తున్నట్టు విమర్శలు ఉన్నాయి. అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే ఈ తంతు బహిరంగంగానే కొనసాగుతోందనే ఆరోపణలు ఉన్నాయి. దీనికి తోడు రాజాపేటకు మంజూరు అయిన మరో మీసేవ వద్దంటూ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి కోర్టును ఆశ్రయించినట్లు తెలిసింది. మీసేవ ముసుగులో జరుగుతున్న ఈ తంతు వల్ల అనేక కార్యక్రమాలు ప్రజలకు రైతులకు కష్టనష్టాలు కలుగుతున్నాయి. లైసెన్స్ కలిగిన వ్యక్తి నిర్వహణలో కొనసాగకపోగా నిబంధనల ప్రకారం రసీదు కంటే ఎక్కువ రుసుము ప్రజల నుండి వసూలు చేస్తున్నారు. జిల్లాలోని మీసేవ కేంద్రాల నిర్వహణను ప్రభుత్వం నిర్దిష్ట ప్రాంతానికి మాత్రమే అనుమతి ఇచ్చిన వేరే ప్రాంతాల్లో నిర్వహిస్తున్నారు అనుమతి పొందిన వ్యక్తుల ద్వారానే కేంద్రాలు నిర్వహించాల్సి ఉన్నప్పటికీ పలుచోట్ల ఈ నిబంధనలు అమలు కావడం లేదు. ఒక కేంద్రానికి కేటాయించిన రెండో యూజర్ ఐడిని ఇతరులకు విక్రయిస్తూ కొందరు నిర్వాహకులు అక్రమంగా డబ్బులు సంపాదిస్తున్నారు అసలు లైసెన్సు పొందిన వ్యక్తులు కాకుండా బినామీల చేతుల్లో మీ సేవ కేంద్రాలు నడుస్తున్నాయి. నిర్ణీత రుసుము కంటే అదనంగా వినియోగదారుల నుండి వసూలు చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. జిల్లాలో 8 మీసేవ కేంద్రాలు ఏర్పాటుకు అధికారులు దరఖాస్తులు కోరగా 209 మంది దరఖాస్తులు చేసుకున్నారు. ఇటీవల వారికి రాత పరీక్షలు సైతం నిర్వహించారు. కాగా రాజాపేటకు మంజూరి అయిన మీసేవ వద్దంటూ మీసేవ నిర్వాహకులు రమేష్ అనే వ్యక్తి కోర్టును ఆశ్రయించినట్లు తెలుస్తోంది. అధికారుల వద్ద తనకున్న పలుకుబడితో రాజపేటకు మరో మీసేవ వద్దంటూ అడ్డుకుంటున్నారు. దళితులకు కేటాయించాలనుకున్న అదనపు మీసేవను పలుకుబడి, డబ్బుతో సదరు రమేష్ అనే వ్యక్తి రాకుండా చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా ఈ విషయంపై అధికారులు స్పందించి మీ సేవలో జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టి నిర్వాహకునిపై చర్యలు తీసుకొని కొత్తగా మంజూరి అయిన మీసేవను వెంటనే ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

ఆత్మకూరు ఎం నవంబర్ 14 ప్రభాత వార్త



ఆత్మకూరు ఎం మండల కేంద్రానికి చెందిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కొండపల్లి కనకమ్మ, జిల్లాల రాజిరెడ్డి, యాస జ్యోతి లకు, ప్రభుత్వ విప్పు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య యాదగిరిగుట్టలో లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారికి చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు అండగా ఉండడంతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎల్లవేళలా ముందు ఉంటుందని ఆలేరు ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కందడి అనంతరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ యాస లక్ష్మారెడ్డి, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి, ఓబీసీ జిల్లా అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు, మండల ప్రధాన కార్యదర్శి జొన్నయి కోడె నగేష్ ,వివిధ గ్రామాల సర్పంచులు కట్టెకోల సుశీల హనుమంత గౌడ్, ఇంద్రాల అంజయ్య, నాగుల సత్యనారాయణ, దయ్యాల మాధవి శ్రీనివాస్, అంబోజు శంకరయ్య, పన్నాల వనజ సత్తిరెడ్డి, మాజీ జెడ్పిటిసి కోడిత్యాల నరేందర్ గుప్తా, మాజీ ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, జిల్లా కార్యదర్శి తవిటి నర్సి రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు నాగుల ఆనంద్ యాదవ్ ,సోలిపురం మల్లారెడ్డి, ఆత్మకూరు యం గ్రామ శాఖ అధ్యక్షుడు దొంతర బోయిన భాస్కర్, పిఏసిఎస్ డైరెక్టర్ పోతగాని మల్లేష్ గౌడ్, ఓ బి సి మండల అధ్యక్షుడు చెరుకు శ్రీనివాస్ గౌడ్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు నోముల వెంకట్ రెడ్డి, మచ్చ పారిశ్రామిక సంఘం అధ్యక్షుడు ఎద్దు వెంకటేశ్వర్లు, సోషల్ మీడియా మండల కన్వీనర్ ఎలగందుల మహేష్, యూత్ మండల అధ్యక్షుడు అనిల్ గౌడ్, జిల్లా కార్యదర్శి తండాల అనిల్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

యాదగిరి గుట్ట వార్త

స్వామి వారిని దర్శించుకున్నఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు నల్ల చంద్ర స్వామి



యాదగిరిగుట్ట నవంబర్ 14,(ప్రభాత వార్త):

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ మ్మ నరసింహ స్వామి దేవస్థానంలో కార్తీక మాసం మొదటి శనివారం సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయ కులు నల్ల చంద్ర స్వామి మాదిగ యాదాద్రి శ్రీ లక్ష్మీ మ్మ నరసింహ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి సన్నిధిలో భక్తిశ్రద్ధలతో పూజలు చేసి ఆశీస్సులు తీసుకున్నారు.ఈ సంద ర్భంగా నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ.. కార్తీక మాసం అత్యంత పవిత్రమైన మాసమని, ఈ మాసంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడం ఎంతో ఆనం దంగా ఉందని తెలిపారు. యాదాద్రి శ్రీ లక్ష్మీ మ్మ నరసింహ స్వామివారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో జీవించా లని ఆకాంక్షి ంచారు.అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ స్వామివారి ఆశీస్సులు లభించాలని, సమాజంలో శాంతి, ఐక్యత, సమానత్వం వెల్లివిరియాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ పవిత్ర కార్తీక మాసం ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని, ప్రజలందరికీ మేలు జరగాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమం లో నల్ల చంద్ర స్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జీ సుంచు ప్రేమ్ మాదిగ,సీనియర్ నాయకులు బూడిద జానీ మాదిగ, మాజీ మండల అధ్యక్షులు ఆకారపు లక్ష్మీ మ్మ నారాయణ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ఆలయం లో ఘనంగా నిత్య కళ్యాణం

యాదగిరిగుట్ట నవంబర్ 14 (ప్రభాత వార్త):



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ మ్మనర సింహస్వామి దేవస్థానంలో శని వారం స్వామి అమ్మ వార్ల ప్రత్యేక పూజలతో పాటు స్వామి అమ్మవార్ల నిత్య కళ్యాణాన్ని ఆలయ అర్చ కులు ఘనంగా నిర్వహించారు. కార్తీక మాసం పురస్కరిం చుకొని కొంతమంది భక్తులు కొండకింద గిరి ప్రదక్షి ణాన్ని భక్తిశద్ధలతో నిర్వహిం చారు. ఈ సందర్భం గా స్వామి అమ్మవార్లకు ఉదయం పంచా మృతాలతో అభిషేకించి పట్టు వస్త్రా లను ధరింపజేసి వివిధ రకాల పుష్పమాలికలతో శోభా యమానంగా అలంకారం చేశారు. అలాగే స్వామి అమ్మ వార్లను ప్రత్యేక పీఠంపై అధి ష్టింప చేసి నిత్య కళ్యాణాన్ని వేద మంత్ర సహితంగా ఘనం గా నిర్వహిం చారు. అనంతరం సువర్ణ పుష్పార్చన గావిం చారు. స్వామి అమ్మ వార్లకు సుదర్శన హోమాన్ని నిర్వహిం చారు. ఈ పూజలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పూజలో హాజరైన భక్తులకు స్వామి అమ్మవార్ల తీర్థప్రసా దాలను ఇవ్వడం చేశారు. దర్శనానికి వచ్చిన భక్తులు కొండకిందగల విష్ణు పుష్క రణిలో పుణ్య స్థానాలు ఆచ రించి స్వామివారి మెట్ల దారిలో వెళ్లి దర్శనం చేసుకు న్నారు.ఈ కార్యక్రమం లో ఆలయ ప్రధానా ర్చకులు కాండూరి వెంకటాచా ర్యులు, సురేంద్ర ఆచార్యులు, శ్రీధరా చార్యులు, మంగళగిరి నరసింహమూర్తి, శ్రీనాథ చార్యులు, ఆలయ అధికా రులు సురేందర్ రెడ్డి, వాసం వెంకటేశు, నాగరాజు, మాటూరి వెంకటేశు తదిత రులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనంపై ఐదుగురు విద్యార్థులు

. తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్.ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తాం.

సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ యాదవేందర్ రెడ్డి

.సూర్యాపేట, నవంబర్ 14 (ప్రభాతవార్త):

రహదారి భద్రతను విస్మరించి ఒకే ద్విచక్ర వాహనంపై ఐదుగురు విద్యార్థులు ప్రయాణిస్తున్న ఘటనను సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ పోలీసులు గుర్తించారు. వెంటనే వారిని ఆపి తల్లిదండ్రులను పిలిపించి వారి సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ యాదవేందర్ రెడ్డి విద్యార్థులకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఒకే ద్విచక్ర వాహనంపై పరిమితికి మించి ప్రయాణించడం అత్యంత ప్రమాదకరమని, ఇలాంటి నిరక్ష ృష్ల చర్యల వల్ల వాహనంపై ఉన్నవారితో పాటు రహదారిపై ప్రయాణించే ఇతరుల ప్రాణాలు కూడా ప్రమాదంలో పడతాయని హెచ్చరించారు. సరదా కోసం చేసే ఇలాంటి ప్రయాణాలు ఒక్కోసారి ప్రాణాంతకంగా మారుతాయని, విద్యార్థులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. మరోసారి ఇలాంటి ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడితే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు వాహనాలు ఇచ్చే విషయంలో అప్రమత్తంగా ఉండాలని, చిన్న వయస్సులోనే రహదారి భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించాలని కోరారు. తమ ప్రాణాలతో పాటు ఎదుటివారి ప్రాణాలను సైతం ప్రమాదంలోకి నెట్టవద్దని విద్యార్థులకు సూచించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని ఎస్ఐ యాదవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.

బాలల దినోత్సవం సందర్భంగా అన్నారంలో బాలల గ్రామసభ

తుంగతుర్తి . నవంబర్ 14. ప్రభాత వా



పిల్లల హక్కుల పరిరక్షణ మరియు ఉపాధ్యాయులు తల్లిదండ్రుల సమిష్టి బాధ్యతతోనే బాల భవిష్యత్తు ముడిపడి ఉంటుందని అన్నారం గ్రామ సర్పంచ్ కుంచాల శ్రీనివాస్ రెడ్డి అన్నారు శనివారం స్థానిక గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బాలల గ్రామసభ నిర్వహించారు .చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు .పిల్లల సమక్షంలో బాల దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి పిల్లలకు మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ భారతదేశ మొదటి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవం రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రత్యేక సభను ఏర్పాటు చేసిందన్నారు .పిల్లలు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ ఉన్నతమైన మార్గంలో పయనించేలా చూడాల్సి న బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్ ఉపసర్పంచ్ సరిత వార్డు సభ్యులు బింగి వెంకటేశ్వర్లు ,లావణ్య ,ఉమా, జానకమ్మ, జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బింగి లక్ష్మ య్య, కార్తీక్ రెడ్డి, పాల బిందెల మహేష్,అంగన్వాడీ టీచర్లు ,ఆశా కార్యకర్తలు, గ్రామ పెద్దలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

యదేచ్ఛగా అక్రమ ఇసుక రవాణా

. కవరేజ్ కి వెళ్ళిన జర్నలిస్టును హత్య చేస్తానని బెదిరింపులు....

అధికారుల నిరక్ష ్యమే ఇసుక మాఫియా కు బలమంటున్న ప్రజలు....

కఠిన చర్యలు తీసుకోవాలంటూ జర్నలిస్టుల ఫిర్యాదు...

రాజాపేట నవంబర్ 14 ప్రభాతవార్త

రాజాపేట మండలంలో అక్రమ ఇసుక రవాణా కొనసాగుతూనే ఉంది. శనివారం యాదగిరిగుట్ట మండలం ధర్మారెడ్డి గూడెం కు చెందిన రెండు ట్రాక్టర్లు అక్రమ ఇసుక రవాణా రాజపేట మండలానికి చేసే క్రమంలో జర్నలిస్టుల కంటపడ్డారు. కవరేజ్ కి వెళ్ళిన జర్నలిస్టుపై లక్ష్మ క్క పల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి దురుసుగా మాట్లాడడమే కాకుండా హత్య చేస్తానని బెదిరిస్తూ అంతు చూస్తానని సవాల్ చేశారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఎస్సై తక్కియుద్దిన్ ఇసుక రవాణా అక్రమంగా చేస్తున్న ట్రాక్టర్లను అదుపులోకి తీసుకున్నారు. మీడియా కవరేజ్ కి వెళ్ళిన జర్నలిస్టు ను తన అనుచరులతో లక్ష్మ క్క పల్లి గ్రామానికి చెందిన వ్యక్తి బెదిరించడం హెచ్చరించడం హత్య చేస్తానని సవాల్ చేయడం జరిగిందని వివరిస్తూ రాజపేట మండల జర్నలిస్టు అసోసియేషన్ బృందం పోలీస్ స్టేషన్ లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. చర్యలు తీసుకోవాలని కోరారు. అక్రమ ఇసుక రవాణా దారులపై చట్టపరమైన కఠిన చర్యలు ఉండాలని, జర్నలిస్టును బెదిరించిన వ్యక్తిపై కేసులు నమోదు చేయాలని ఇలాంటి సంఘటనలు పునారావృతం కాకుండా చూడాలని జర్నలిస్టు బృందం ఎస్సై తక్కియుద్దిన్ ను కోరారు.

సాగునీటిరంగ నిపుణులు విద్యాసాగర్ రావు



తుంగతుర్తి . నవంబర్ 14. ప్రభాతవార్త..

రాష్ట్రం లో తెలంగాణ ప్రాంతనికి సాగునిటిరంగం లో జరుగుతున్న అన్యాయం పై పోరాటం చేసిన రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్, సాగునీటి రంగ నిపుణులు అమరజీవి విద్యాసాగర్ రావు అని బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విద్యాసాగర్ రావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కెసిఆర్ వెంట నడుస్తూ తెలంగాణా ప్రాంతానికి కావాల్సిన నీటివనరులు ఏర్పాటు, ఉపయోగాలా గురించి చర్చించి సూచనలు అందించిన తుంగతుర్తి నియోజకవర్గ వాసి విద్యాసాగర్ రావు కృషి అభినందానియమని కొనియాడారు. ఈ కార్యక్రమం లో జిల్లానాయకులు గుండగాని రాములుగౌడ్, మండల నాయకులు తునికిసాయిలు గౌడ్, గోపగాని రమేష్ గౌడ్, ఉప్పల నాగమల్లు, నల్లబెల్లి వెంకటేష్, గోపగాని వెంకన్న గౌడ్.. తదితరులు పాల్గొన్నారు.

47 సంవత్సరాల తర్వాత ఒకటైన పూర్వ విద్యార్థులు

తుంగతుర్తి . నవంబర్ 14. ప్రభాతవార్త..



మండల పరిధిలోని వెలుగు పల్లి జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 1978 !!79 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు 47 ఏళ్ల తర్వాత తిరిగి శనివారం రోజు వెలుగు పల్లి ఉన్నత పాఠశాలలో అపూర్వ సమ్మేళనంలో ఒకరినొకరు కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు చిన్ననాటి జ్ఞాపకాలను తరగతి గదిలో చేసిన చిలిపి అల్లరి కొంటె పనులను గుర్తు చేసుకుంటూ గత స్మృతులను నెమరు వేసుకున్నారు. అనంతరం నాటి ఉపాధ్యాయు లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాటి ఉపాధ్యాయులు రంగారెడ్డి ,అహల్య ,పుష్ప ,నారాయణ ప్రస్తుత ప్రధాన ఉపాధ్యాయుడు అబ్బయ్య పూర్వ విద్యార్థులు అశోక్ రెడ్డి ,కర్ణాకర్ ,సోమన్న, మల్లికార్జున్ ,చారి ,వసంత తదితరులు పాల్గొన్నారు.

బాలల దినోత్సవం సందర్భంగా సరస్వతి విద్యాలయంలో ఘనంగా వేడుకలు

ఆత్మకూరు ఎం నవంబర్ 14 ప్రభాత వార్త



ఆత్మకూరు ఎం మండల కేంద్రంలో సరస్వతి విద్యాలయం ఇంగ్లీష్ మీడియం లో బాలల దినోత్సవం సందర్భంగా స్వర్గీయ జోహార్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు రైటింగ్ డ్రాయింగ్ కాంపిటీషన్ నెహ్రూ గురించి ఉపన్యాస కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ పారిశ్రామికవేత్త సరస్వతి విద్యాలయం కరస్పాండెంట్ తొర్రవీస్టు మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి తరానికి వారసులు అని అన్నారు. విద్యార్థులకు బాలల దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థి క్రమశిక్షణతో పాటు, గురువులు చెప్పిన విద్యను ,శ్రద్ధగా విని బాగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. యువత మత్తు పదార్థాలకు, దూరంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సరస్వతి విద్యాలయం ప్రిన్సిపాల్ పంజాల నరసయ్య గౌడ్, వైస్ ప్రిన్సిపాల్ కోమిరిశెట్టి ఐలయ్య, ఉపాధ్యాయులు చెరుకు విష్ణు, యాసిన్, సుధాకర్ ,లలిత, మహేశ్వరి,



ఆర్థిక సహాయంగా బియ్యం అందజేత



నూతనకల్. నవంబర్ 14 ప్రభాతవార్త..

మండల పరిధిలోని ఎడవెల్లి గ్రామానికి చెందిన ఆలేటి భద్రయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా శనివారం తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం తుంగతుర్తి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గాజుల తిరుమల్ రావు ఆధ్వర్యంలో వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయంగా 100 కేజీల బియ్యాన్ని వారికి అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జటంగి సరిత కృష్ణ ఉప సర్పంచ్ దిండిగాళ్ళ భూలక్షి ్మ వెంకన్న బొడ్డు సైదులు తుమ్మల వెంకటేశ్వరరావు గాజుల ఉపేందర్ బొడ్డు వెంకన్న ముత్తయ్య రమేష్ చిరంజీవి జానీ లింగయ్య సూరయ్య మల్లయ్య రవి గంగయ్య నరసయ్య సుదర్శన్ ఫాన్సీ తదితరులు పాల్గొన్నారు

నాగార్జునలో ఘనంగా బాలల దినోత్సవ, కార్తీక వన భోజన మహోత్సవ వేడుకలు..

నూతనకల్, నవంబర్ 14 ప్రభాతవార్త..



మండల కేంద్రంలోని నాగార్జున ఐఐటి ఒలంపియాడ్ స్కూల్ లో బాలల దినోత్సవ, కార్తీక వన భోజన మహోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పండిత్ జోహార్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం చిన్నారులచే వివిధ రాష్ట్రాలకు చెందిన సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేసే దుస్తులను అలంకరింపజేసి ప్రదర్శించారు.చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు వేషధారణలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. తదుపరి ఉసిరి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించి విద్యార్థులకు వన భోజన కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ మాట్లాడుతూ బాలల దినోత్సవ ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేయడంతో పాటు కార్తీక మాస ప్రత్యేకతను, ఉసిరి చెట్టుకు పూజ,వనభోజన మహోత్సవ ప్రత్యేకతను గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయలక్షి ్మ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి గౌడ్,మొగుళ్ల వెంకటనారాయణ,బిక్కీ రామన్న,మహమ్మద్ మతిన్, నల్లగొండ వెంకట్,సౌమ్య, ప్రియాంక,రాజేశ్వరి,సునీత, యాస్మిన్,శ్వేత,స్వప్న,సౌజన్య, కళ్యాణి,పావని,ప్రియాంక, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు బాగున్నపుడే దేశం బాగుంటుంది





ఆలేరు నవంబర్ 14 ప్రభాతవార్త;

విద్యార్థులు బాగున్నప్పుడే దేశం బాగుంటుందని రిటైర్డ్ టీచర్, నీరు మినరల్ వాటర్ అధినేత పుష్ప మాల గణేష్ అన్నారు. బాలల దినోత్సవం వేడుకలు పురస్కరించుకొని శనివారం ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల కార్యక్రమంలో పాల్గొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వారి కూతురు డా. రజిత వంగ పంపించిన ఉచిత స్టీల్ వాటర్ బాటిల్లను విద్యార్థులకు అందజేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మనకు లభించిన విద్యావకాశాలను సద్వినియోగం చేసుకోవాలని. కష్టపడి చదువుకుని, మంచి పౌరులుగా ఎదగాలని ఆకాంక్షి ంచారు. విద్య కేవలం పుస్తకాలకే పరిమితం కాకూడదని, అది మీలో ఆలోచనా శక్తిని, సృజనాత్మకతను, నైతిక విలువలను పెంచాలని, చదువుతో పాటు క్రీడలు, కళలు , ఆధునిక సాంకేతికతను నేర్చుకున్నప్పుడే పరిపూర్ణమైన వ్యక్తులుగా ఎదుగుతామని, దానికోసం విద్యార్థులు పాటుపడాలని సూచించారు. అనంతరం ఎంఇఒ, ప్రధానోపాధ్యాయులు. పుష్పమాల గణేష్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎర్ర లక్షి ్మ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దాసరి మంజుల, ఎన్సిసి అధికారి దూడల వెంకటేష్, ఉపాధ్యాయులు రావుల సత్యనారాయణ రెడ్డి, సైదులు, ఆర్ సైదులు, పరమేష్, నరేంద్ర స్వామి, శంకర్ రెడ్డి, మేఘరాజు,జ్ఞాన ప్రసూన, స్వర్ణలత, శోభారాణి, రాధిక, కవిత, శ్రీధర్, సురేష్, జోష్న తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

బీబీనగర్, నవంబర్ 14, ప్రభాత వార్త:

బాలల హక్కులను పరిరక్షి ంచాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదని సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్, కడెం పాండురంగం, బొర్ర రమేష్, సిద్ధ గొని శ్రీకాంత్ గౌడ్, బండారి అమరేందర్ ధర్నాబోయిన కిలేందర్, బింగి అలివేలుమంగా శ్రీనివాస్ లు అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా వివిధ గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొని మాట్లాడారు.బాలల హక్కుల పరిరక్షణ ప్రతీఒక్కరి బాధ్యత అని, బాలబాలికలకు సురక్షి త బాల్యం, విద్య, ఆరోగ్యం, గౌరవప్రదమైన జీవితం పొందే హక్కు ఉందన్నారు. బాలలపై జరిగే లైంగిక వేధింపులు, బాల్యవివాహాలు, బాలకార్మికత్వం, బాలల అక్రమ రవాణా వంటి సమస్యలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బాలలు తమ కు ఎదురయ్యే సమస్యలకు భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు.ఈ సభల ద్వారా బాలల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, అభివృద్ధి, రక్షణ, నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం, పోషకాహారం పై చర్చించారు. బాల్య వివాహాల నిర్మూలన, బాలల హక్కులు పై అవగాహన కల్పిస్తూ బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఆయా కార్యక్రమంలో ఉపసర్పంచులు పాల్గొన్నారు.



విద్యార్థులు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి

బీబీనగర్ నవంబర్ 14, ప్రభాతవార్త:

హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న భారత్ సమ్మిట్‌కు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హాజరవుతున్న నేపథ్యంలో బీబీనగర్ మండల కేంద్రంలోని పోచంపల్లి చౌరస్తా వద్ద శనివారం బీజేవైఎం ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం కార్యక్రమం నిర్వహించారు.మండల బీజేపీ అధ్యక్షులు భువనగిరి సదానందం గౌడ్ పర్యవేక్షణలో, బీజేవైఎం మండల అధ్యక్షులు ఎరుసాని శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పోలీసులు బీజేపీ, బీజేవైఎం నాయకులను అడ్డుకుని అక్రమంగా అరెస్టు చేశారు.అనంతరం బీజేపీ మండల అధ్యక్షులు భువనగిరి సదానందం గౌడ్ మాట్లాడుతూ హైదరాబాద్‌లో జరుగుతున్న భారత్ సమ్మిట్ దేశ అభివృద్ధి గురించి చర్చించే వేదికగా కాకుండా, భారతదేశ ప్రతిష్ఠను, రాజ్యాంగ సంస్థలను కించపరిచేందుకు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై వ్యక్తిగత విమర్శలు చేయడానికి ఉపయోగించుకుంటున్నారని విమర్శించారు. దేశంలో ప్రజా మద్దతు కోల్పోయి, వరుస రాజకీయ పరాజయాలను ఎదుర్కొంటున్న కాంగ్రెస్ పార్టీ తన రాజకీయ ఉనికిని చాటుకునేందుకు ఇలాంటి వేదికలను ఉపయోగించుకుంటోందని అన్నారు.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీలు, 13 డిక్లరేషన్లు, 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారంలోకి వచ్చి దాదాపు మూడు సంవత్సరాలు గడుస్తున్నా విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని విమర్శించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీజేవైఎం తరపున మూడు ప్రధాన ప్రశ్నలు అడుగుతున్నామని తెలిపారు.రెండు లక్షల ఉద్యోగాల హామీ ఏమైంది? నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీని ఎప్పుడు అమలు చేస్తారు?ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారు? బకాయిల కారణంగా విద్యార్థులు, కళాశాలలు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు ప్రభుత్వం ఎప్పుడు పరిష్కారం చూపుతుంది?స్కాలర్‌షిప్, మెస్ ఛార్జీలు ఎప్పుడు విడుదల చేస్తారు? పేద విద్యార్థుల విద్యకు ఆటంకం కలగకుండా ప్రభుత్వం ఎప్పుడు నిధులు విడుదల చేస్తుంది చెప్పాలన్నారు.అంతర్జాతీయ వేదికలపై రాజకీయ విమర్శలు చేయడం కంటే, తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంపై కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బోయపల్లి గోపాల్ రెడ్డి, బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఇంజమూరి ప్రభాకర్, జిల్లా ఓబీసీ అధ్యక్షులు పసులాది రామచందర్, బీజేపీ మండల ఉపాధ్యక్షులు సురకంటి హరిప్రసాద్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు కాసుల శ్రీకాంత్ గౌడ్, గూడూరు శ్రీనివాస్ రెడ్డి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు దొంతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి నిమ్మల శివ, మండల సోషల్ మీడియా కన్వీనర్ నకిర్తి శ్రీకాంత్ గాదె గణేష్ రెడ్డి, బూత్ అధ్యక్షులు కురుమిండ్ల భాస్కర్, బర్మా గణేష్ ఎర్రోళ్ల వెంకటేష్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.






గోర్ బంజారా ధర్మాన్ని, సంస్కృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది..

బీబీనగర్, నవంబర్ 14, ప్రభాతవార్త

:గోర్ బంజారా ధర్మాన్ని పరిరక్షి ంచుకోవడంతో పాటు మన పూర్వీకులు అందించిన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ సొసైటీ, సేవాలాల్ గుట్ట వ్యవస్థాపక అధ్యక్షులు ధరావత్ చంద్ర భాను నాయక్ అన్నారు. మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ బంజారా సమాజం ప్రస్తుతం ఎదుర్కొంటున్న పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మన బంజారా సమాజానికి చెందిన పలువురు ఇతర మతాల్లోకి మారుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయని తెలిపారు.మన పూర్వీకులు మనకు అందించిన గోర్ బంజారా ధర్మం, సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను భావితరాలకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మన సమాజానికి చెందిన ఇతర మతాల్లోకి వెళ్లిన సోదర సోదరీమణులను ప్రేమతో, ఆత్మీయతతో మన స్వధర్మంలోకి తిరిగి ఆహ్వానించాలని పిలుపునిచ్చారు.బంజారా సమాజంలో ఐక్యత, ఆత్మీయత, సామాజిక విలువలను పెంపొందిస్తూ యువత మన ధర్మం, సంస్కృతి పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మన ధర్మాన్ని కాపాడుకుందాం.. మన సంస్కృతిని నిలబెట్టుకుందాం.. మన సంప్రదాయాలను భావితరాలకు అందిద్దాం.. గోర్ బంజారా సమాజ ఐక్యతను చాటుదాం అని ధరావత్ చంద్ర భాను నాయక్ పిలుపునిచ్చారు.



కిడ్స్ కింగ్ డమ్ లో ఘనంగా స్వ పరిపాలన దినోత్సవం

బీబీనగర్, నవంబర్ 14, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని కిడ్స్ కింగ్ డమ్ గ్లామర్ హైస్కూల్లో శనివారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి చక్కగా విద్యా బోధన చేశారు. విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి కలిగించడంతోపాటు వారిలో దాగివున్న ప్రతిభా పాటవాలను వెలికి తీసి ఉపాధ్యాయుల పట్ల విద్యార్థుల పట్ల గౌరవ భావం పెంపొందించే లక్ష ్యంతో బాలల దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థుల స్వ పరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంతో పాటు విద్యా బోధన జరిగేలా భవిష్యత్తులో పరిపాలనా విధానాన్ని నేర్చుకునేలా వారిలోని నాయకత్వ లక్షణాలను, సామర్థ్యాన్ని తెలుసుకునేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాఠశాల కరస్పాండెంట్ కె.వి మధుసూదన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ గత 34 సంవత్సరాలుగా విద్యార్థుల భవిష్యత్తు కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. విద్యార్థుల బోధన పద్ధతిపై, నాయకత్వం లక్షణములపై అవగాహన కల్పించేందుకు చిల్డ్రన్స్ డే సందర్భంగా ప్రతిఏటా విద్యార్థుల స్వ పరిపాలన దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాహుల్ ఎడ్యుకేషన్ సొసైటీ డైరెక్టర్ జి. నాగలక్షి ్మ,ప్రిన్సిపాల్ బిఎస్ఎన్. రాజు, హెడ్మాస్టర్ ఎం. భవాని, పి. రామ్ చరణ్ రెడ్డి ప్రిన్సిపాల్ అనూష కుమారి, వైస్ ప్రిన్సిపాల్ బి. శ్రీ నయని,టీచర్లు పి. చక్రిత, సహస్ర తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకోవాలి

ఉపాధ్యాయులను బోధనకు మాత్రమే పరిమితం చేయాలి

మాజీ శాసన మండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి , టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆది మూలం వెంకట్.

హుజూర్ నగర్ (గరిడేపల్లి), నవంబర్ 14 ,ప్రభాతవార్త : ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకుని బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంతోపాటు సమాజం తీసుకోవాలని మాజీ శాసన మండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి సూచించారు .శనివారం హుజూర్ నగర్ పట్టణం లోని టౌన్ హాల్ లో టీఎస్ యుటిఎఫ్ సూర్యాపేట జిల్లా ఆరవ మహాసభలు టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎన్ సోమయ్య అధ్యక్షతన ప్రారంభమయ్యాయి . మహాసభల ప్రారంభానికి ముందు ఉపాధ్యాయుల మహా ర్యాలీ పట్టణంలోని కొత్త బస్టాండ్ నుండి టౌన్ హాల్ వరకు నిర్వహించారు . ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరై మహాసభలను ప్రారం భిస్తూ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల సంఖ్య రోజు రోజుకు తగ్గుతున్న నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి నమోదును పెంచాల్సిన బాధ్యతను ఉపాధ్యా యులు ప్రభుత్వము సమాజం తీసుకోవాలని సూచిం చారు. ఈ మధ్యకాలంలో పట్టణాలలో జనాభా పెరిగిన నేపథ్యంలో పట్టణ ప్రాంతంలో కొత్త పాఠశాలలను ఏర్పాటు చేయాలని సూచిం చారు. టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి ఆదిమూలం వెంకట్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులకు బోధనకు మాత్రమే పరిమితం చేయాలని సూచించారు . ఇటీవల కాలంలో పాఠశాలలలో ఉపాధ్యా యులకు బోధనేతర పనులకు మొదటి ప్రాధా న్యత ఇస్తూ .. బోధనకు రెండవ ప్రాధాన్యత ఇస్తూ పాఠశాలకు సంబంధించిన సమాచారాన్ని ఆన్లైన్లో పంపించడం గూగుల్ సీట్లు నింపడం లాంటి అనేక సాంకేతిక అంశాలకే పరిమితం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో పాఠశాలలో బోధన కుంటుపడుతుందని తద్వారా విద్యార్థులలో నాణ్యత లోపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు సిహెచ్ రాములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయులకు సంబంధించి రెండవ పిఆర్సి కమిషన్ రిపోర్టును వెంటనే ప్రకటించి జూలై 2023 నుంచి అమలు చేయాలని సూచించారు. అనంతరం జరిగిన విద్యా సదస్సులో జాతీయ విద్యా విధానం 2020 గత ఆరేళ్ల అమలు పరిణామాలు అనే అంశంపై ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ ఆమంచి నాగేశ్వర్ స్ఫూర్తి దాయక సందేశాన్ని ఇచ్చారు. అదేవిధంగా అనంత రం జరిగిన చైతన్య సదస్సులో అమెరికా యుద్ధోన్మాదం ప్రపంచ సంక్షోభం అనే అంశంపై ప్రముఖ సామాజిక ఆర్థిక రాజకీయ విశ్లేషకులు డాక్టర్ అందసత్యం నిర్మాణాత్మకమైన సందేశాన్ని ఇచ్చారు. ఈ మహాసభల ప్రారంభంలో జాతీయ పతాకాన్ని ఏ రాజశేఖర్ రెడ్డి ఆహ్వాన సంఘం అధ్యక్షుడు బీరెల్లి శ్రీనివాసరెడ్డి,ఎస్ టి ఎఫ్ ఐ పతాకాన్ని జి వెంకటేశ్వర్లు టీఎస్ యుటిఎఫ్ పతాకాన్ని చెన్నా సైదులు ఆవిష్కరించారు. ఈ జిల్లా



మహాసభలలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముదిరెడ్డి రాజశేఖర్ రెడ్డి ,రాష్ట్ర కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం ,టీఎస్ యుటిఎఫ్ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ అనిల్ కుమార్ ,నల్లగొండ జిల్లా అధ్యక్షులు ఎర్ర శేఖర్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి గేర నరసింహ ,ఎఫ్ డబ్ల్యూ ఎస్ రాష్ట్ర కోశాధికారి ఎడ్ల సైదులు ,టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ జాగటి యాకయ్య ,నల్లగొండ ఖమ్మం వరంగల్ శాసనమండలి వామపక్షాల బలపరిచిన అభ్యర్థి కొల్లి సత్యనారాయణ ,సూర్యాపేట టీఎన్జీవో జనరల్ సెక్రెటరీ దున్నా శ్యామ్ ,తాప్రా జిల్లా ప్రధాన కార్యదర్శి మన్నే యాదగిరి, టిఎస్పివి జిల్లా అధ్యక్షులు ఆర్ ధన మూర్తి ,రాష్ట్ర ఉపాధ్యక్షులు కేఏమంగ ,టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కే అరుణ భారతి ,జిల్లా కోశాధికారి గుల్ల వెంకటయ్య, మండల విద్యాధికారి సైదా నాయక్, జెవివి జిల్లా అధ్యక్షులు సైదులు,జిల్లా కార్యదర్శులు ఆర్ దామోదర్,జెట్టి కమల, నాగేశ్వరరావు, ఆడం, రమేష్, రమేష్ ,సాంబయ్య, శ్రీనివాసచారి ఆడిట్ కమిటీ సభ్యులు చిక్కుళ్ళ గోవింద్, వెంకటేశ్వర్లు, హుజూర్ నగర్ ,మఠంపల్లి మండలాల బాధ్యులు వీ రామకృష్ణ,ప్రభాకర్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఆర్ సైదులు, శ్రీనివాసరెడ్డి,జ్యోతి ,స్రవంతి, రేణుక తదితరులు పాల్గొన్నారు.

కాలానుగుణంగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

మొదటి పేజి తరువాయి

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ పంటల దిగుబడిని పెంచుకోవాలని, రైతులకు జిల్లా యంత్రాంగం అన్ని విధాలా అండగా ఉంటుందని తెలిపారు.నల్లగొండ పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్లో అఖిల భారత కిసాన్ సభ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ ప్రదర్శన (అగ్రి షో)ను జిల్లా కలెక్టర్ నల్గొం డమేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రదర్శనలో ఏర్పాటు చేసిన 120 స్టాళ్లను సందర్శించి, వ్యవసాయ రంగానికి సంబంధించిన ఆధునిక పనిముట్లు, యంత్రాలు, నూతన సాంకేతిక పద్ధతులు, వివిధ వ్యవసాయ ఉత్పత్తులను పరిశీలించారు. శనివారం నుండి మూడు రోజులపాటు జరిగే ఈ వ్యవసాయ ప్రదర్శనలో కలెక్టర్ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా వ్యవసాయ రంగంలో అనేక మార్పులు చోటుచేసుకుంటున్నాయని, రైతులు వాటిని అందిపుచ్చుకోవాలని సూచించారు. నేలను నమ్ముకొని జీవిస్తున్న రైతులు నేల స్వభావం, నీటి లభ్యత, వాతావరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని పంటలు సాగు చేయాలని సూచించారు. ప్రస్తుతం ఎల్నినో ప్రభావంతో వాతావరణంలో మార్పులు చోటుచేసుకుంటున్నాయని, చలికాలంలో కూడా వేసవిని తలపించేలా ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని ,రానున్న రోజుల్లో నీటి లభ్యత తగ్గే అవకాశం ఉన్నందున తక్కువ నీరు అవసరమయ్యే పంటలు సాగు చేయాలని, సాంప్రదాయ పద్ధతుల్లో పంటలు సాగు చేస్తే పెట్టుబడులు కూడా తిరిగి వచ్చే పరిస్థితి ఉండకపోవచ్చని హెచ్చరించారు. ఏ నేలలో ఏ పంట పండుతుంది? ప్రస్తుత వాతావరణానికి అనుకూలమైన పంటలు ఏమిటి? అనే అంశాలను రైతులు ముందుగానే ఆలోచించి సాగు ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు.సేంద్రియ వ్యవసాయ పద్ధతులకు ప్రాధాన్యత ఇస్తూనే అవసరాన్ని బట్టి శాస్త్రీయ విధానాలను పాటించాలని, ఆధునిక టెక్నాలజీని వినియోగించుకొని నాణ్యమైన దిగుబడులు సాధించాలని అన్నారు. వ్యవసాయంలో వస్తున్న నూతన



ఆవిష్కరణలు, యంత్రాలు, సాగు పద్ధతులపై రైతులు అవగాహన పెంచుకోవడానికి ఇలాంటి వ్యవసాయ ప్రదర్శనలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు.ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తోందని, రైతు భరోసా ద్వారా పెట్టుబడి సాయం అందిస్తోందని తెలిపారు.స్ప్రింక్లర్, డ్రిప్ వంటి సూక్ష్మ సేద్య పద్ధతులను ప్రోత్సహిస్తోందని, నేషనల్ మిషన్ కార్యక్రమాల ద్వారా ఆయిల్ పామ్, ఇతర నూనెగింజల పంటల సాగుకు ప్రోత్సాహం, విత్తనాలు, సబ్సిడీలు అందిస్తున్నట్లు వివరించారు.కూరగాయల సాగు, పప్పుధాన్యాల సాగుకు కూడా వివిధ పథకాల ద్వారా సహకారం అందిస్తోందని తెలిపారు.జిల్లాలో ఇప్పటికే సుమారు 14 వేల ఎకరాల్లో నూనెగింజల పంటల సాగు చేపట్టామని, మరింత మంది రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుకు ముందుకు రావాలని కోరారు. వ్యక్తిగతంగా సాగు చేయడం సాధ్యం కాని రైతులు రైతు సంఘాలు, గ్రూపులుగా ఏర్పడి సమష్టి సాగు చేపడితే అధిక లాభాలు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు.రైతులు పండించిన పంటలకు కేవలం ముడి ఉత్పత్తుల రూపంలోనే కాకుండా వాటిని ప్రాసెసింగ్ చేసి మార్కెట్లో విక్రయించే దిశగా ఆలోచించాలని సూచించారు. ప్రస్తుతం సూపర్ మార్కెట్లలో విక్రయిస్తున్న అనేక ఉత్పత్తులు వ్యవసాయం నుంచే వస్తున్నాయని, పంటలకు విలువ జోడించి ప్రాసెసింగ్ చేస్తే రైతులకు మరింత ఆదాయం లభిస్తుందని అన్నారు. రైతులే స్వయంగా ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసుకుంటే మిల్లులకు ముడి సరుకుగా విక్రయించాల్సిన అవసరం లేకుండా నేరుగా మార్కెట్లో ఉత్పత్తులను అమ్ముకొని అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో కూడా చిన్న తరహా పరిశ్రమలు, ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసుకునేందుకు అవకాశాలు ఉన్నాయని, ఆసక్తి ఉన్నవారు ముందుకు వస్తే అవసరమైన సహకారం అందించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులు వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, సబ్సిడీలు, ఆధునిక సాగు పద్ధతులపై పూర్తి అవగాహన పొందాలని సూచించారు. వ్యవసాయాన్ని కేవలం సంప్రదాయ సాగుగా కాకుండా ఆధునిక సాంకేతికత, ప్రత్యామ్నాయ పంటలు, పంటల ప్రాసెసింగ్, మార్కెటింగ్తో అనుసంధానం చేసి లాభదాయక రంగంగా అభివృద్ధి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. నల్గొండ పట్టణంలో వ్యవసాయ ప్రదర్శన నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, గర్వంగా ఉందని, రైతు బాగుంటే దేశం బాగుంటుందని, రైతు పండిస్తేనే మనకు అన్నం దొరుకుతుందని, రైతు దేశానికి వెన్నెముక అని, రైతుల కోసం ప్రభుత్వం రుణమాఫీ, రైతు భరోసా, రైతు బీమా కల్పిస్తున్నదని, రైతులు మారుతున్న కాలానికి అనుగుణంగా పంటలు సాగు చేయాలని ఎల్ నినో ప్రభావం వల్ల తక్కువ నీటి పంటలను . పండించాలని తెలిపారు. ఈ సమావేశంలో జాతీయ ప్రధాన కార్యదర్శి విష్ణు కృష్ణ , డిప్యూటీ మేయర్ ఆమీర్ అలీ, మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డి, మాజీఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ చెరుకు సీతారాములు, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి , తుమ్మల వీరారెడ్డి, మల్లు లక్ష్మి, ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, బండ శ్రీశైలం, పాలడుగు నాగార్జున, జూలకంటి రాజేందర్ ప్రమీల, స్టాల్స్ యాజమానూలు, రైతులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమం కోసం సహకార సంఘాలు

హుజూర్ నగర్ పీఏసీఎస్ సంఘం చైర్మన్ జక్కుల నరేందర్ యాదవ్

హుజూర్ నగర్ (గరిడేపల్లి), నవంబర్ 14 ,ప్రభాతవార్త : రైతుల సంక్షేమం, సహకార రంగం అభివృద్ధి లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాయని రైతులు ఈ పథకాలను సద్వి నియోగం చేసుకుని ఆర్థికంగా బలోపేతం కావాలని హుజూర్ నగర్ పీఏసీఎస్ సంఘం చైర్మన్ జక్కుల నరేందర్ యాదవ్ సూచించారు. అంతర్జాతీయ సహకార వారోత్సవాల సందర్భంగా శనివారం పీఏసీఎస్ ఆవరణలో జెండా ఆవిష్కరించారు . అనంతరం మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో రైతులకు రూ. 25 లక్షల స్వల్పకాలిక రుణాలు మంజూర య్యాయని తెలిపారు. ప్రస్తుతం మంజూరైన రుణాలు పూర్తయిన అనంతరం తిరిగి రుణాలు మంజూరు చేయనున్నట్లు పేర్కొన్నారు. స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలు అవసరమైన రైతులు సహకార సంఘం ద్వారా రుణ సదుపాయాన్ని పొందవచ్చని వివరించారు. అలాగే సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ధాన్యాన్ని





కొనుగోలు కేంద్రంలో విక్రయించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని కోరారు. సహకార సంఘాల బలోపేతం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత అభివృద్ధి చెందుతుందని, రాష్ట్రం, దేశం అభివృద్ధిలో రైతుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. రైతులు సహకార భావనతో ముందుకు వచ్చి సంఘాల అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. రైతుల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని, రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని స్పష్టం చేశారు. సహకార సంఘాన్ని మరింత బలోపేతం చేసి రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్య క్రమంలో సంఘం డైరెక్టర్లు కంచర్ల మధుసూదన్ రెడ్డి, రాయల వెంక టేశ్వర్లు, ఇందిరాల లక్ష్మి, దేవరం మల్లేశ్వరి, జక్కుల మల్లమ్మ, కటారి శ్రీనివాస్, కందుల పద్మ, గోసుల శ్రీను, దుగ్గి బ్రహ్మం, మీసాల శ్యాంసుందర్, భూక్యా లచ్చిరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు. బూరుగడ్డ లో మండలంలోని బూరుగడ్డ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో చైర్మన్ మేకపోతుల వెంకన్న సహకార జెండా ఎగరవేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎరగని రాధ నాగరాజు దేవాలయ చైర్మన్ యరగాని బిక్షం గౌడ్ , కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త యరగాని మట్టపల్లి ,వార్డు మెంబర్ సోమగాని నాగేశ్వరరావు ,సోషల్ మీడియా తోట వీరబాబు, సి ఈ ఓ నిమ్మాది వీరయ్య కార్యక్రమంలో పాల్గొన్నారు.

యాదాద్రిలో పెరిగిన భక్తుల రద్దీ



యాదగిరిగుట్ట నవంబర్ 14 (ప్రభాతవార్త):

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసిం హస్వామి దేవస్థానంలో శని వారం కార్తీక మాసం పురస్కరించుకొని అనూహ్యం గా భక్తుల ?రద్దీ పెరిగింది. దీంతో దేవస్థానంలోని ప్రత్యేక క్యూ లైన్లు ధర్మ దర్శనం క్యూలైన్లు ప్రసాదాలకివలైన్లు బ్రేక్ దర్శనం క్యూలైన్లు భక్తులతో కిక్కిరిసిపోయాయి ఆలయ పరిసరాలు విష్ణు పుష్కరిణి కళ్యాణకట్ట అన్నదానం భక్తులతో నిండిపోయాయి. ఆదివారం సెలవు దినం పురస్కరించుకొని భక్తుల ఎక్కువగా ఉంటుందని ఉదయం నుండే భక్తులు క్యూ లైన్లలో వేచి ఉన్నారు స్వామివారి దర్శనానికి దాదాపుగా 6 గంటల సమయం పట్టిందని భక్తులు తెలిపారు అలాగే స్వామివారి దర్శనానికి సుమారు 75 వేల మంది దర్శనానికి వచ్చినట్టు దేవస్థానం అధికారులు వెల్లడించారు భక్తుల రద్దీకి అనుగుణంగా దేవస్థానం అధికారులు అన్ని వసతి సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని చర్యలు తీసుకున్నామని దేవస్థానం అధికారులు తెలిపారు. రద్దీకి అనుగుణంగా భక్తులకు మంచినీటి వసతి సౌకర్యం టాయిలెట్ సౌకర్యము ఏర్పాటు చేసినట్లు తెలిపారు దర్భాలయంలో స్వామివారిని దర్శించుకోవడానికి తోపులాట జరగకుండా అన్ని చర్యలు తీసుకున్నామని అధికారులు వెల్లడించారు.

యాదాద్రి భువనగిరి బ్యూరో,

రక్తంతో తడిసిన స్ట్రెచర్లు..

అపరిశుభ్రతతో కంపుకొడుతున్న పరిసరాలు
వైద్యుల నిరక్ష్యంపై ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఫైర్



యాదాద్రి భువనగిరి బ్యూరో, ప్రభాతవార్త:

ప్రాణాలు కోల్పోయిన వారి మృతదేహాలకు గౌరవప్రదంగా వీడ్కోలు పలకాల్సిన ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ.. రక్తపు మరకలు, అపరిశుభ్రతకు నిలయంగా మారింది. పోస్టుమార్టం పూర్తయిన తర్వాత స్ట్రెచర్లపై రక్తపు మరకలను సైతం తొలగించలేని దుస్థితి నెలకొంది. మార్చురీ పరిసరాలు శుభ్రతకు నోచుకోకపోవడం, కనీస నిర్వహణ లేకపోవడం ఆసుపత్రి సిబ్బంది నిరక్ష్యానికి అద్దం పడుతోంది. వైద్యసేవల్లోనే కాదు.. మృతదేహాల నిర్వహణలోనూ ఇంతటి నిరక్ష్యమా అంటూ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించడంతో ఆసుపత్రి వర్గాల్లో కలకలం రేగింది.ఫకీరుగూడెం గ్రామానికి చెందిన నాగయ్య మృతదేహాన్ని పరిశీలించేందుకు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన బీర్ల ఐలయ్యకు మార్చురీలోని దారుణ పరిస్థితులు కనిపించాయి. పోస్టుమార్టం అనంతరం స్ట్రెచర్లపై రక్తపు మరకలు అలాగే ఉండటం, పరిసరాల్లో అపరిశుభ్రత రాజ్యమేలుతుండటాన్ని చూసి ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. మార్చురీ నిర్వహణ ఇంత అధ్వానంగా ఉంటే ఎలా? విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ఏం చేస్తున్నారని వైద్యులను నిలదీశారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యం అందించడమే కాకుండా, మృతదేహాల విషయంలోనూ కనీస గౌరవం, పరిశుభ్రత పాటించాల్సిన బాధ్యత ఉందని స్పష్టం చేశారు.పేద ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాల్సిన ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఇలాంటి నిరక్ష్యాన్నికి తావుండకూడదని విప్ పేర్కొన్నారు. పోస్టుమార్టం పూర్తయిన వెంటనే స్ట్రెచర్లు, పరికరాలు, గదులు, పరిసరాలను పూర్తిస్థాయిలో శుభ్రం చేయాలని ఆదేశించారు. రక్తపు మరకలు, వైద్య వ్యర్థాలను నిరక్ష్యంగా వదిలేయడం వల్ల ఇన్ఫెక్షన్లు వ్యాపించే ప్రమాదం ఉందని, పరిశుభ్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విధుల్లో నిరక్ష్యం వహించే వారిని ఉపేక్షించేది లేదని, ఇలాంటి పరిస్థితులు పునరావృతమైతే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఒకవైపు ప్రభుత్వ ఆసుపత్రులను ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేస్తున్నామని చెబుతుండగా.. మరోవైపు మార్చురీల్లో కనీస పరిశుభ్రత కరువవడం విమర్శలకు తావిస్తోంది. ప్రజాప్రతినిధుల పర్యటనలోనే ఈ దుస్థితి వెలుగుచూస్తే, నిత్యం అక్కడికి వచ్చే మృతుల కుటుంబాలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయో అర్థం చేసుకోవచ్చు. విప్ ఆగ్రహం, హెచ్చరికలతోనైనా ఆసుపత్రి నిర్వహణలో మార్పు వస్తుందా? లేక పర్యటనల సమయంలో హడావుడి చేసి ఆ తర్వాత యథావిధిగా వదిలేస్తారా? అన్నది ప్రశ్నార్థకంగా మారింది. మృతదేహాలకు గౌరవం ఇవ్వడం కూడా ప్రభుత్వ వైద్య వ్యవస్థ బాధ్యతేనని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.



సీసీ రోడ్డు పనులు ప్రారంభం

రాజాపేట నవంబర్ 14 ప్రభాతవార్త

రాజాపేట మండలం నర్సాపురం గ్రామంలో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బిర్లా ఐలయ్య సహకారంతోటి సీసీ రోడ్డు పనులను శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎమ్మశిరీష నాగరాజ్, పంచాయతీ కార్యదర్శి మమత, ఉప సర్పంచ్ నారపాక కరుణాకర్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు. నరసాపురం గ్రామం తరపున ఎమ్మెల్యే కి ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు

తండ్రికి తలకొరివి పెట్టిన తనయ..

కొడుకు లేని లోటు తీర్చిన కూతురు

రాజాపేట, నవంబర్ 14: ప్రభాతవార్త



కన్నతండ్రికి కడసారి వీడ్కోలు పలుకుతూ ఓ కూతురు కన్నీటిని దిగమింగి అంతిమ సంస్కారాలు నిర్వహించింది. మండలంలోని జాల గ్రామానికి చెందిన వార్డు సభ్యుడు బత్తుల బాలయ్య శనివారం గుండెపోటుతో మృతి చెందాడు. ఆయనకు కుమారుడు లేకపోవడంతో కూతురు కనకమ్మ తండ్రి అంత్యక్రియల బాధ్యతను భుజాన వేసుకుంది. సంప్రదాయాలకు అతీతంగా తండ్రికి తలకొరివి పెట్టి అంతిమ సంస్కారాలు నిర్వహించింది. కడసారి తండ్రికి కూతురే కొరివి పెట్టిన దృశ్యం అక్కడున్న వారిని కలచివేసింది. ఈ ఘటన గ్రామస్తులను కన్నీరు పెట్టించింది.

రాజాపేట లో చాచా నెహ్రూ జయంతి వేడుకలు

రాజాపేట, నవంబర్ 14 ప్రభాతవార్త

రాజాపేట మండల కేంద్రంలో శనివారం భారత మాజీ ప్రధాని చాచా నెహ్రూ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం దివ్యాంగుల బాల బాలికలకు అంగన్వాడీలో పటాకులు, బిస్కెట్లు పంపిణీ చేశారు. అనంతరం జరిగిన ప్రత్యేక గ్రామసభలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ నమిల మహేందర్ గౌడ్ , పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గొల్లెన స్వామి , ఉప సర్పంచ్ నమిల కేదారి గౌడ్ , డాక్టర్ చింతల రవి, ఆడెపు శ్రీశైలం, ఐరేని నవీన్ కుమార్, చుంచునారాయణ, గణేష్, గొలుసుల యాకుబ్, వెంకటేష్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.బాలల దినోత్సవం సందర్భంగా కుర్రారం స్కూల్లో గ్రామ సభ ఏర్పాటు చేసి బాలల దినోత్సవం సందర్భంగా గ్రామ సర్పంచ్ బొడ్డు భాస్కర్ పిల్లల చేత కేక్ కటింగ్ చేసారు. అంగన్వాడీ పిల్లలకు వార్డు నెంబర్ జన్ని మోనిక బాలరాజ్ పిల్లలకు ప్లేట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొడ్డు భాస్కర్, వార్డు సభ్యులు మేడి స్వరూప నంద పాండు రాపాక మానస పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు హై స్కూల్ హెచ్చ ంట్ కోటిరెడ్డి ప్రైమరీ హెడ్మాస్టర్ నర్సింలు అంగన్వాడీ టీచర్ ఆశ స్వరూపం సంఘ బంధం అధ్యక్షురాలు రాధా వి బి కే దీవెన తదితరులు పాల్గొన్నారు.

పనులను ప్రారంభించిన సర్పంచుల ఫోరం అధ్యక్షులు

రాజపేట నవంబర్ 14 ప్రభాతవార్త

అభివృద్ధిలో భాగంగా 5కోట్ల 85లక్షలతో మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులను పాముకుంట గ్రామ సర్పంచ్ రంగా నరేష్ గౌడ్ శనివారం ప్రారంభించారు. గ్రామంలోని ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ పనులు చేపట్టినట్లు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ నరేష్ గౌడ్ మాట్లాడుతూ, గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ దశలవారీగా అభివృద్ధి పనులు చేపడతామని పేర్కొన్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్న సర్పంచ్‌ను గ్రామస్తులుఅభినందించారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్,వార్డు సభ్యులు, గ్రామస్తులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



నెమిల గ్రామపంచాయతీలో ఘనంగా బాలల గ్రామసభ

రాజాపేట నవంబర్ 14 ప్రభాతవార్త

రాజాపేట మండలం నమిల గ్రామపంచాయతీ ఆవరణలో భారత తొలి ప్రధాన మంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని శనివారం నిర్వహించబడిన జాతీయ బాల దినోత్సవం సందర్భంగా నమిల గ్రామపంచాయతీ నందు పాఠశాల విద్యార్థులకు ప్రత్యేక గ్రామసభ సర్పంచ్ పులి రాజు అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా సర్పంచ్ పులి రాజు విద్యార్థులను తల్లిదండ్రుల ఉద్దేశించిమాట్లాడారు. నేటి బాలలే రేపటి భారత దేశ భవిష్యత్తు అని పిల్లల ఎదుగుదలతోని దేశ ప్రగతి ముడిపడి ఉందన్నారు. బాలలకు నాణ్యమైన విద్య మెరుగైన ఆరోగ్యం పోష్టికాహారం సంతోషకరమైన బాల్యం అందించడంలో నమిల గ్రామపంచాయతీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు.ఉపసర్పంచ్ మార్క శివ బాలలను ఉద్దేశించి మాట్లాడుతూ క్రమశిక్షణతో బాలలు చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. వారితో కలిసి సహపంక్తి భోజనం చేయడం మరింత ఆనందాన్ని నింపింది. అనంతరం స్వీట్లు బిస్కెట్లపంపిణితో ఆనందదాయకంగా గ్రామసభ జరిగింది.ఈ కార్యక్రమంలో సెక్రెటరీ జమీల్ వార్డు సభ్యులు కొలిపాక మల్లేష్ నీల రాజు పాఠశాల ప్రధానోపాధ్యాయులు భరత్ కుమార్ అంగన్వాడీ టీచర్లు పద్మ శోభ కారోబార్ యాకయ్య గ్రామపంచాయతీ సిబ్బంది మరియు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ఎన్నికల హామీ ప్రకారం పాత పెన్షన్ అమలు చేయాలి

సిపిఎస్ ఉద్యోగుల సంఘం డిమాండ్



ఆత్మకూరు ఎం నవంబర్ 14 ప్రభాత వార్త

ఎన్నికల మేనిఫెస్టో హామీ ప్రకారం సెప్టెంబర్ 1, 2004, తర్వాత నియమతులైన ఉద్యోగ ఉపాధ్యాయులందరికీ తక్షణమే పాత పెన్షన్ విధానాన్ని ఓ పి ఎస్ పునరుద్ధరించాలని సిపిఎస్ ఉద్యోగుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కోశాధికారి దొడ్డి రవి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 17న విడుదల చేసిన మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ సిపిఎస్ రద్దు హామీ ఇచ్చిందని అన్నారు.ప్రభుత్వం ఏర్పడి మూడేళ్లు గడుస్తున్న ఆ హామీని నెరవేర్చకపోవడం ఉద్యోగుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తుందని ఉపాధ్యాయ ఉద్యోగ ల సామాజిక భద్రత కోసం రాష్ట్రవ్యాప్తంగా పిలుపులో భాగంగా ఈనెల 17 తేదీన ఉద్యోగ ఉపాధ్యాయులందరూ సామూహిక సెలవు పాటించి జిల్లా కేంద్రంలో ధర్మదీక్షలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఉపాధ్యాయులకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ అధ్యక్షుడు రవి, ఉపాధ్యాయ సంఘం నాయకులు పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణకు కృషి

నడిగూడెం, నవంబర్ 14, ప్రభాతవార్త:



మండలంలోని ఈకేపేట తండా లో బాలల దినోత్సవం సందర్భంగా శనివారం గ్రామసభ నిర్వహించారు. బాలల హక్కులు, విద్య, ఆరోగ్యం, పోషకాహారం, భద్రత, సంక్షేమంపై అవగాహన కల్పించారు. సర్పంచ్ దారావత్ వరలక్ష్మి వెంకటరమణ మాట్లాడుతూ బాలల సమగ్ర అభివృద్ధికి, పరిరక్షణకు కృషి చేయనున్నట్లు తెలిపారు. బడి బయట ఉన్న పిల్లలంతా పాఠశాలల్లో చేరాలన్నారు. బాల కార్మిక వ్యవస్థ, బాల్య వివాహాలను అరికట్టాలన్నారు. బాలికలకు సమాన విద్యా అవకాశాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాంబాబు, ఉపసర్పంచ్ బానోతు ప్రమీల, వార్డు సభ్యులు దారావత్ అమ్మి, మదార్, ప్రధానోపాధ్యాయులు భాస్కర్, అంగన్వాడి టీచర్లు బుజ్జి, భద్రమ్మ, మంజుల తదితరులు పాల్గొన్నారు.

కృష్ణవేణి పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు.

రామన్నపేట, నవంబర్ 14ప్రభాత వార్త



మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో బాలల దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు నెహ్రూ తో పాటు భారతమాత, భగవాన్ అయ్యప్ప,ఇతర జాతీయ నాయకుల, రైతులు వివిధ వర్గాల ప్రజల వేషధారణలతో అందరినీ ఆకట్టుకున్నారు. పాఠశాల నుండి విద్యార్థులు ర్యాలీగా వెళ్లి స్థానిక పాత బస్టాండ్ లో ఉన్న నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాలలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ బి సురేష్, అకాడమీ డైరెక్టర్ జేవిఎన్ఎస్ మణి పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

బాల్యవివాహాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

అడ్డగూడూరు, నవంబర్ 14 (ప్రభాత వార్త):



బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని కంచనపల్లి గ్రామ సర్పంచ్ చెడే అంబేద్కర్ పిలుపునిచ్చారు. శనివారం గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.చిన్న వయసులో బాలికలకు వివాహాలు చేయడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని, రక్తహీనతతో పాటు ప్రసవ సమయంలో ప్రాణాపాయం ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ స్వరూప, ఆయా యాదలక్ష్మి, గ్రామ కార్యదర్శి వెంకన్న, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యాకస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం

మోత్కు నవంబర్ 14 ప్రభాతవార్త

దేశ భవిష్యత్తు చిన్నారుల చేతుల్లోనే ఉందని సాయి చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ బి రవీందర్ రెడ్డి అన్నారు. బాలల దినోత్సవం పురస్కరించుకొని జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్నారులు చదువుతోపాటు చక్కని క్రమశిక్షణ అలవర్చుకొని భవిష్యత్తులో ఉత్తం పౌరులుగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ వేషధాలు లో ఉన్న చిన్నారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బి కవిత రవీందర్ రెడ్డి ఉపాధ్యాయులు ఎన్ సైదులు ఎండి పాషా వసీం సంపూర్ణ పాల్గొన్నారు. పాలడుగు సదర్శాపురం గ్రామాలలో ఘనంగా బాలల దినోత్సవం మోత్కూరు మండలం సదర్శాపురం పాలడు గ్రామాలలో నెవరు జయంతి పురస్కరించుకొని బాల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాలడుగు గ్రామంలో పీఎం శ్రీ ఎంపీ యుపిఎస్ పాఠశాలలో, స్థానిక సర్పంచ్ అంతటి భగవంతు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు. సదర్శాపురం గ్రామంలో గ్రామ సర్పంచ్ మూనుకుంట్ల నీలకంఠం అధ్యక్షతన బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉపసర్పంచ్ వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.